UNIVERSAL
LIBRARY
OU_204194
UNIVERSAL
LIBRARY

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T83.1 N21 U  Accession No. T4752

Author నరసింహారావు, మునిమాణిక్యం

Title ఉపాధ్యాయుడు 1946

This book should be returned on or before the date last marked below.

# ఉపాధ్యాయుడు

శ్రీ మునిమాణిక్యం నరసింహారావు

బి. ఏ., యల్. టి.

12
అణాలు

పబ్లిషర్సు : అద్దేపల్లి అండ్ కో

సరస్వతీ పవర్ ప్రెస్

రాజమహేంద్రవరము

అసలు కాపీరైటు హక్కులు గ్రంథకర్తవి
1948 సం. ఆఖరువరకు సరస్వతీ పవర్ ప్రెస్ వారివి

# ప్రకాశకుల కృతజ్ఞత

విఖ్యాతకథానికారచయిత శ్రీ, మునిమాణిక్యం నరసింహారావుగారు, తాము రచించియున్న 1. నేనూ మా కాంతం, 2. కాంతం కైఫీయతు. 3. మునిమాణిక్యం కథలు, 4. మునిమాణిక్యం నాటికలు, 5. కాంతం కాపరం, 6. ఉపాధ్యాయుడు, 7. మేరీ కహానీ, 8. తిరుమాళిగ అనే గ్రంథము లెనిమిదిన్నీ, మా ప్రకటనశాఖ యెడల తమకు గల ఆదరాభిమానములతో, అయిదు సంవత్సరములవరకును మేము మాత్రమే ప్రకటించుకొనే హక్కు మాకు దయచేసియున్నారు. ఇందుకు, వారికి మే మెంతయు కృతజ్ఞులము. అవన్నియు వెన్వెంటనే మేము ప్రకటింపబూనుకొన్నాము.

దొరబాబు అనే పుస్తకములో ఉన్న మూడుకథలు యీపై 1, 5 పుస్తకాలలో చేరిపోయినవి.

మరిన్నీ, ఇదివరకే వారు సర్వాధికారములతోడను మాకు దయచేసియుండిన "కాంతం కథలు" అనే గ్రంథమును, ఇప్పుడిప్పుడే మేము రెండవ కూర్పు ప్రకటించి ఆంధ్రమహాజనులకు నివాళించుకొనియున్నాము.

రాజమండ్రి
1 జనవరి 1944

ప్రొప్రయిటరు
సరస్వతీ పవర్ ప్రెస్

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
For Addepally & Co., Educational Publisher
1st Edition 1946 No. 4191/1946

# విషయసూచిక


| | | | పేజీ |
|---|---|---|---|
| 1 | "మాస్టరీ" సంపాదన | ... | 4 |
| 2 | ఉరుములు-మెరుములు | .. | 14 |
| 3 | శిక్షాస్మృతి | ... | 18 |
| 4 | లంగూడీ ప్రకరణము | ... | 25 |
| 5 | వ్యాకరణబోధ | ... | 31 |
| 6 | వాళ్ళు—వీళ్లు | ... | 39 |
| 7 | ఇరుగూ—పొరుగూ | ... | 49 |
| 8 | ఇంటా—బయటా | ... | 58 |
| 9 | మా—కష్టాలు | ... | 71 |
| 10 | తజ్రుబా—ఏ—ఉస్తాద్ | ... | 77 |

# కృతజ్ఞత

ఈకథలు చిన్నప్పుడు మా శివశంకరశాస్త్రిగారు నాలో పెంపొందించిన ఉపజ్ఞకు ఫలితాలు. వారు చూపిన దారిలోనే ఇవి ఇంతవరకూ రాణించి ఆంధ్రుల అభిమానాన్ని పొందినవి.

నాకు దేశంలో కొద్దో గొప్పో పేరుప్రతిష్ఠలు తీసుకొచ్చింది, నన్ను కథకుని గా తయారుచేసింది, మా శివశంకరశాస్త్రిగారే.

అందుకని నిజంగా నేను పుస్తకం వ్రాసి కృతజ్ఞత చూపాలిసింది మా సాహితీసమితి సభాపతులకే. అప్పుడప్పుడు మిత్రులు బాగున్న విషయాలను మెచ్చుకుంటూ నాలో ఉత్సాహం పురికొల్పినా అవి క్షణికాలు.

నిజంగా చేయూతా, స్థానం, యిచ్చింది మా శాస్త్రిగారే.

మా సాహితీసమితి సభాపతులూ, పండితులూ, దేశభక్తులూ, ఉత్తమకవులూ, నాకు గురుమూర్తులూ అయిన శ్రీ శ్రీ శివశంకరశాస్త్రిగారికి నా కృతజ్ఞతను విన్నవించుకొంటున్నాను.

# 1

## "మాస్టర్జీ" సంపాదన.

ఉపాధ్యాయుని జీవితం అందరు అనుకొన్నట్లు అంథ కారయుక్తమైనది కాదనీ, బ్రతకలేక బడిచదువు చెప్పుకో అనే మాట నిజము కాదనీ, అనుభవించేవాడికి ఈజీవితంకూడా హాస్యరసము ఇస్తుందనీ చెప్పటమే దీనియొక్క ముఖ్యోద్దేశము.

మా ప్రశ్నలకు కుర్రవాళ్లు ఇచ్చే జవాబులు, వాళ్లు చేసే అల్లరులు, రాసే రాతలు మాకు ఆనందించవలసినదే కాని చిత్రించటంమూలాన పాఠకులను రంజింపజేయ ప్రయత్నించుట దుర్ఘటమైనకార్యము. అయినా పూనుకొన్నాను. నేను ఎటువంటి ఉత్సాహపూరితమైన హృదయంతోను, కుతూహలంతోను వ్రాస్తున్నానో, అటువంటి హృదయాలతోనే పాఠకులు దీనిని చదువవలెను. కాని ఉన్నతాదర్శములు, ఉత్కృష్టప్రేమ, గంభీర భావములు, నీతిపాఠములు ఇవి ఉత్తమకావ్యలక్షణాలు అని అనుకొని వాటికోసం యీ వ్యాసంలో చూస్తే ఏమీ కనుపించవు. అటువంటి ఉత్తమవిషయములు మీకు కావలెనంటే ఈ వ్యాసం చదువవద్దు.

కానిప్పు మనసార నవ్వుదా మనుకొంటే రండి, మంచో చెడ్డో, నవ్వటం ప్రధానం. చిరునవ్వు నవ్వినాసరే, కడుపు చెక్కలయ్యేటట్లు నవ్వినాసరే, నాకేదైనా సంతోషమే. అది మీఆరోగ్యాన్ని అనుసరించిఉంటుంది ధన్వంతరి సిద్ధాంతప్రకారం

బహుశః పిత్తకోశాన్ని ఆధారంచేసికొని ఉంటుంది. పైత్యతత్వం అయితే కిరకిరబడి నవ్వుతారు. కొంచెం వాతంకూడా కలిసిఉంటే చిరునవ్వు నవ్వుతారు. సంశ్లేష్మం దాటిన వాళ్ళకు ఈ పుస్తకం చదవటానికి అర్హత లేదు. వాళ్ళకు పైత్యం బొత్తుగా నశించి నాడి వాతంమీద హంసనడకలాగ నడుస్తుంది. అట్టివారికి నవ్వురాదు.

ఇంగ్లీషుభాషలో జెరోం, జేకోబు, కెనెన్, హావర్డు, వుడ్‌హౌస్, కాల్రిఫోర్డు, ఎన్‌టుసీ మొదలైన సుప్రసిద్ధ హాసికుల పుస్తకాలతో పరిచయం ఉన్నవాళ్ళకు ఈవ్యాసం కొంచెం రుచిస్తుంది.

ఆదిలో నిర్వృతి, ధనలక్ష్మి అని ఇద్దరు అక్కచెల్లెండ్రు ఉండేవారు. ధనలక్ష్మికుమారులు వర్తకంవ్యాపారము, వాణిజ్యాలు నడపటం మొదలైన పనులు చేసి ధనవంతులైనారు. నిర్వృతి కుమారులు బడిచదువు చెప్పుకొని బీదలైనారు. బీదలైన ఉపాధ్యాయులు నిర్విశేషజీవనమైన నిర్వృత్తికి నిర్వాణానికి అర్థంలేనిదైన మనుగడ అనుభవిస్తున్నారు.

అట్టి నిష్ఫలమైన జీవనము ఇంత నిస్సారము త్రాగి జీవిస్తే నేమని నిశ్చయించుకొని దానికై అన్వేషణ ప్రారంభించినాను. కావలెను అన్నచోటనల్లా నా కాగితముపంపినాను. నేను పంపిన విన్నపములు పాషాణ విద్యార్థులకు చెప్పిన విద్యలాగ, అగ్నిలో పోసిన ఆజ్యంలాగ నామరూపాలు లేకుండా పోయేవి.

పెద్దవాడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు కావ లెనని విని ఆ వూరు ప్రయాణం కట్టాను. దరకాస్తుపంపితే లాభంలేదని స్వయంగా ఆ పాఠశాలాధికారులను చూచుటకు నిశ్చయించుకొన్నాను.

దరఖాస్తు వ్రాసి పెట్టెలో పెట్టుకొని కావలసిన బట్టలు తీసికొని ఇల్లువదలు దేరి రెండడుగులు వేసేసరికి పిల్లి ఎదురుగా వచ్చింది. దాన్ని నాలుగు తిట్టి, తిరిగి ఇంటికిపోయి, అరుగు మీద కూర్చుని, కాళ్లు కడుక్కొని రెండు బియ్యపుగింజలు నమిలి, మా అమ్మాయినే నాకెదురుగా రమ్మని ముందుపం పాను. ఈతడా కన్యాముత్తైదువు ఎదురుగా వచ్చిందని సంతో షించి బయలుదేరినాను. కాకి ఒకటి ఎడమవైపునుంచి కుడి వైపునకు పారటంవల్ల సుభశకునాలు ద్విగుణంగా వచ్చినవని సంతోషించి రైలెక్కి పెద్దవాడ చేరాను.

ఆయన ఇల్లు పెద్దబజారులో ఉంది. పెద్ద అరుగులఇల్లు. ఆ అధికారి వైశ్యకుల వయోవృద్ధుడు. అందుచే నమస్కరించాను. ఆయన ఆజ్ఞను అనుసరించి ఒక ధూళిధూసరితమైన కుర్చీలో కూర్చున్నాను. మాఇద్దరికీ సంభాషణ ఇల్లా జరిగింది. ఆయన నావంక దేరిపారజూచి.

'మీ దే వూరండి ?'

'తిరువూరు.'

'ఎందు కొచ్చారు ?'

'తమ పాఠశాలలో పనిచేయటానికి ఒక బి. ఎ. కావ

ఆయునని విని తమను చూడటానికి స్వయంగా వచ్చినాను.'

ఈ మాటల్లో ఏముందోకాని ఆయన చిరునవ్వు నవ్వి ప్రక్కనున్న మరొకవైశ్య ప్రముఖునివంక చూశాడు. చూశావా? ఎంతమంది వస్తున్నారో ఈ ఉద్యోగంకోసం.— అనే అర్థం ఆ చూపులోవుంది. మళ్ళీ ఆయన నావంక చూచి,

“తమరు గ్రాడ్యుయేట్లేనా”

“మొన్నే బి. ఏ. ప్యాసు అయినానండి.”

“అంతే, గ్రాడ్యుయేట్లన్నమాటేనా? ఏమైనా అనుభవం ఉందాండి.”

“ఏమీ లేదండి నేను గ్రాడ్యుయేట్నే”

“సరే మా కో గ్రాడ్యుయేటు కావాలని పెద్దమాష్టరు గారు చెప్పారు. మీ ఊరికి ఈప్రాంతం చాలాదూరముకదా. ఇక్కడ ఉంటారా? ఈమధ్య ఒకాయన ఇట్లాగేవుంటానని ఆర్డరు పుచ్చుకొని చెప్పకుండా వెళ్ళిపోయినాడులెండి. దాని తరువాత విచారిస్తే వాళ్ళ ఊరిదగ్గరే ఏదో వుద్యోగం దొరికిందని తెలిసింది.”

“మీకు అటువంటి భయం వుండనక్కరలేదు. ఎక్కడుంటే అదే నాకు స్వగ్రామము. పొలమూ బాట్రా లేని వాళ్లకు ఎక్కడ పొట్టగడిస్తే అదే స్వదేశం” అని కొంచెం దీనంగా మాట్లాడినాను.

ఆయనకు నాయందు అభిమానం కలిగినట్లుంది. ఎందుచేతనంటే నన్ను హెడ్ మాష్టరును చూచిరండని అన్నాడు.

ఆ హెడ్‌మాస్టరుగారు నాకు బాల్యంలో గురువు. ఆయన నావిషయంలో ఏవిధమైన అడ్డూ పెట్టక 'రేపు తప్పక వెళ్ళమన్నాడు. నేనుకూడా నీకు చేయదగిన సాయము చేస్తా' నన్నాడు మహానుభావుడు. అట్టి సహృదయుడు వందనీయుడు.

మర్నాడు ఆయనను చూడటానికి బయలుదేరినాను. తెల్లమల్లు కట్టాను. పాప్లిన్‌చొక్కా, సిల్కుకోటు వేసుకున్నాను. కొంచెము డాబుగా ఉండాలని నా ఉద్దేశం.

నన్ను ఒంటిగంటకు సరిగ్గా రమ్మన్నాడు. నేను సరిగ్గా ఆవేళకు పోయేసరికి ఆయన పనిలో వున్నాడు. ఏమి చేసేది? అక్కడే కుర్చీలో కూర్చున్నా. గంటైంది, మూడైంది, ఆయన రాలేదు. ఎండకాలం కావటం చేత నోరెండిపోతున్నది. బైటికి వెళ్ళి ఒక్క సోడానీళ్లు తాగివద్దామనుకుంటే, తీరా నేను కాలు బయట పెట్టేసరికి ఆయన వచ్చి, నేను రాలేదనుకొని వెళ్ళిపోతాడేమో అని భయం. అల్లాగే అక్కడ అయిదు గంటలవరకు కూర్చున్నాను. అప్పటికి ఆయన దర్శనం అయినది.

"మీరు వచ్చి ఎంతసేపైందండి ?"

"ఒంటిగంటకే వచ్చానండి"

"మీ కా నెల్లూరాయన కనపడ్డాడా?"

"ఎవరండీ ఆయన ?"

"మీకు తెలియదా? యమ్. ఏ. ప్యాసు అయినాడట మిమ్మల్ని ఎరుగునట. ఎక్కడో కలిసి చదువుకొన్నారట."

"ఎంగనండి"

"పొడుగుగా, ఒక్కబల్చగా, చామన చాయన వుంటాడండి. మిమ్మల్ని బాగా ఎరుగుదునన్నాడు"

"కావచ్చు. నాకే మాత్రము జ్ఞాపకంలేదు. అయితే ఎందుకొచ్చాడండి ?"

"మీ మాస్టరుగనే ఉద్యోగానికే వచ్చాడు. చాలా ఇబ్బందిగావుంది. జీతం ఏమిఇచ్చినా పుచ్చుకుంటా నంటే అని ఎంతో ప్రాధేయపడ్డాడు. కాని మిమ్మల్ని అడగంది నేను మాట ఇయ్యనని పంపాను. సాయంత్రం వస్తానన్నాడు. ఇంకా కాసేపటికి వస్తాడు అనుకొంటూ. లేకపోతే బైట కాచుక్కున్నాడో ముందు మీరు వచ్చారు. మీరు వద్దంటేనే ఇంకోరికి ఇయ్యటం"

ఆహా! ఎంత విశ్వాసపాత్రుడు ఈయన, అని నాకు సంతోషం కలిగింది. అందుకని అన్నాను—

"అయ్యా, మీరు ధర్మం ఆలోచించారు. నేను మిక్కిలి అవసరంలోనున్నా. నాకు దయచేసి ఆర్డరు ఇయ్యండి."

"ఇయ్యటానికి అభ్యంతరములేదు. మీకు మాకు జీతం దగ్గరే కుదరాలె."

"ఎం తంటారు?."

"మీకు ముందుగానే మనవిచేస్తున్నా. మాస్కూలులో జీతాలు తక్కువ. అదైనా తొమ్మిదినెలలకే ఇస్తాము. మీయిష్టమైతేనే రండి, లేపోతే వెళ్లండి. క్రిందటిసంవత్సరం వెళ్లిపోయిన గ్రాడ్యేటుకు 28 ఇచ్చేవాళ్లం. ఆయనచాలా అను

భవం కలవాడు. నవ్వుతారేమి! నామాటయందు నమ్మకం లేకపోతే సుబ్బారావుగారిని కనుక్కోండి. ఆయనకు బంధువుడే ఆయన. ఈనెల్లూరు ఆయన ముప్ఫై ఇయ్యమంటున్నాడు. మీకు అనుభవముంటేను. M. A. అయినా కాకున్నా. ఏమియ్యమంటారు?"

ప్రభూ! బి. ఏ. కు ఎంత విలువ వుందో నాకు బోధపడ్డది. ప్రాణం చల్లబడ్డది. గుండె ఓగుసుకుపోయింది. నోట మాట రాలేదు. నేను అంత తక్కువకు ఒప్పుకోకపోతే M. A సిద్ధంగా వున్నాడు ఇంకోనోట ఇంతకంటె ఎక్కువవస్తుందని నమ్మకం ఏల్లాగ? అని ఆలోచిస్తూ వుండంగానే, ఎవరో కుర్రవాడు వచ్చి నెల్లూరు ఆయన వచ్చాడు అని చెప్పాడు ఇంకేముంది ఈవుద్యోగం వాడు లటిక్కిన వేసుకెళ్లటానికి సిద్ధంగా వున్నాడు. అధికారి నావంక చూచి నవ్వాడు, "ఏమంటావు పోతున్నది బేరం. నీయిష్టం" అన్నట్టు. నేనూ ఆయనవంక దీనంగా చూస్తూ "నలభై అయినా యిప్పించండి" అన్నాను. ఆయన ఒక చిరునవ్వునవ్వి "అబ్బో! ఎంత అడిగావు! మాకు అందికలో లేదే! ఇక లాభంలేదు! బేరం కుదరదు" అని మాటలు తర్జుమాలో అర్థంవచ్చేచూపులు చూశాడు.

నేను 'ఇక లాభంలేదు. పరుగెత్తి పాలు త్రాగేకంటె నుంచుని నీళ్లు త్రాగటం మేలు' అని అనుకొని, సరే ముప్పై అయిదయినా నాకు ఇప్పించండి అని అన్నాను.

"ముప్పైఇస్తే ఆయనే వస్తాడు. నామాట అబద్ధం

అయితే ఆయనను పిలిచి మీయెదటనే మాట్లాడించమంటారా?" అన్నాడు. "ఎబ్బే మీమాటయందు నమ్మకం లేక కాదు. దయచేసి నే పడిపించి ఇయ్యండి"

"అకంతా వట్టిమాట. ప్రాక్టీసు వలెనే 28 ఇస్తాను. మీఇష్టమైతే చెప్పండి. ఇక్కడ పనిచేయటానికి సరే అంటే ఇప్పుడే ఆర్డరు ఇస్తాను."

ఏమిచేసేది "సరే ముప్ఫై అయినా ఇయ్యండి" అన్నాను. ఆయన చిఱునవ్వు నవ్వి "మీరు అదృష్టవంతులు పెద్దమాస్టరు గారు కూడా సిఫారసు చేశారు. మీరు అభిమానంగా పనిచేస్తారనే నమ్మకంతో మీకు ఆర్డరు ఇస్తున్నాను" అని "ఒరేయి, వీరి అప్లికేషను తీసి తెచ్చి ఆర్డరు పైని కొట్టమను గుమాస్తాతో. ఆ కొత్తమాస్టారిని ఆ పుస్తకంతో చేర్పి రమ్మని చెప్పు" అని అన్నాడు.

"ఆర్డరు వస్తుంది తీసుకపొండి. మీకు మాస్కూలు పాత విద్యార్థులుకూడాను. విశ్వాసంగా పనిచేయకపోతే అయితే నాకో సందేహంవుంది. అటుగుతాను కోపంలేదుగదా" అన్నాడు ఆయన. "నేను చిన్నవాడిని తమరు పెద్దలు. మీమీద నాకు కోప మేమిటి? దయచేసి చెప్పండి మీసందేహ మేమిటో" అన్నాను.

"ఏమిలేదండీ, మాస్కూలులో కొంచెం అల్లరికుర్రవాళ్ళు వున్నారు. చూడబోతే మీదగ్గర నదరు తక్కువ. చెప్పగల ధైర్యం వుందా?" అని అన్నాడు ఆయన. మల్లుబట్ట

పాస్టినుచో కొన్ని సిల్కుకోటు వేసికొన్నా. సదరు తక్కువ గాళ్ళోలు ఆయనకళ్ళల్లో. అయినా నిజ్ఞనమలితే లాభం లేదని "అయ్యా ఒక్కమాట చెబుతానువినండి. సదరు మటుకు తక్కువే కాని చెప్పటం సిసలుగా వుంటుం" దని అన్నా. సత్కళిఖామణి హృదయానికి ఈమాటలు టంకంపొడిలాగ అతికినవి. వృత్తరక్షణంలో ఆర్డరు తెచ్చి నాచేతికిచ్చి చిరునవ్వుతో అక్షుద్రవ తుడిచిసుకూ, అన్నాడు.

అప్పుడు నాకు ఆయనను మాస్తే కలిగినరీతి నాకొకసారి మద్రాసులో మూర్ మార్కెట్టులో ఒకషాపువాన్ని పుట్టిన సహ్యాభావంతో తులతూగుతుం. నేనూ మరియొక పెద్ద మనిషి ఆమార్కెట్టుకు పోయి కొన్ని వస్తువులు బేరం చేశాము. ఎన్నో చిన్న వస్తువులు కొన్నాము. తరువాత ఒక పెద్ద పాంటెకెలము బేరము చేశాము అది మాపాలకు చాలా డాబుగావుంది పైకి పాలిష్ తెంపా దారు లంగాగవుందికాని దానిఖరీదు అంతవుండదని మాకు తెలుసు కాని ఎంతో నిశ్చయించి చెప్పలేము. అతడు సదిరూపాయలు చెప్పాడు. చివరకు మాపాతున్నరకు పైసలుచేసి కొన్నాను. ఈవ్యవహారమంతా దీక్షతో గమనిస్తున్న (పక్కషాపువాడు మేము పోతుంటె మావంక నవ్వుతూ చూచి You are lucky అన్నాడు.

అసలు ఆకలం అర్ధరూపాయి ఖరీదు. అందుకని మమ్ములను వేళాకోళానికి వాడు అల్లా అన్నాడట దానితరువాత

తెలిసింది.

ఈస్కూలు అధికారి అంతే. నెల్లూరాయన కేవలము కల్పిత పురుషుడు. అట్లా ఒక యస్. ఏ. ను సృష్టించి బేరాలు సాగించటం ఆ స్కూలువారి సహజమైన వ్యాపారమని తరువాత నాకు స్నేహితులు చెప్పినారు. ఎట్లాగనయితేనేమి ఆ స్కూలులో ఉద్యోగం దొరికింది.

## 2

### ఉరుములు - మెరుపులు.

నేను ఉపాధ్యాయుడుగా పాఠశాలకు వెళ్లిన మొదటి రోజు నా సమగ్రజీవనంలో పండుగదినము- అంతవరకును స్వేచ్ఛగా తిరిగినాను. నావిద్యార్థిదశ నిష్కంటకమైనది. నేను గడపిన మనుగడ నిష్కళంకమైనది. నాజీవితము మృదుమధురసుమశయ్యయే కాని, కంటకభూతలము కాదు. కలతంపులెరుగను. తంత్రములెరుగను. మాయలెరుగను.

ఆరోజు— ఏమి మార్పు నాజీవితంలో విద్యార్థిగా బల్లపైన కూర్చుండేవాడిని కుర్చీలో కూర్చునే రోజు. విద్యార్థిగా నున్నపుడు ఉల్లాసంగా పాఠశాలకు పోయేవాడిని. ఆరోజు ఏదో చెప్పలేని భయము నన్నుపట్టుకొన్నది. కొంతక్రొత్త, కొంతబిడియము, కొంతసిగ్గు, కొంతభయము నన్నుఆవరించుకొన్నవి.

మా అధికారి సదరు విషయమును నొక్కి చెప్పటం మూలాన నా వస్త్రాలవిషయమై పడవలసిన జాగ్రత పడ్డాను. కట్టు పంచ మొదలుకొని శిరోధారణవరకు సలక్షణంగాను శాస్త్ర నిబంధనానుకూలంగాను ప్రవర్తించాను. ఇంత జాగ్రత్తగా ముస్తాబు చేసికొని నా బాలురతో ప్రథమ పరిచయం చేసుకొంటానికి బయలుదేరాను. నా బాలురను చూడవలెనని నే నెంత తహతహ పడుతున్నానో క్రొత్తమాస్టరును చూడాలని వాళ్ళూ అంత వేగిర పడుతున్నారు.

నేను ఆఖరవ ఫారంలోకి పోవాలని తెలిసింది. పరిపరిగ మున నే పెద్దక్లాసుకు పోవలసి వచ్చిందే అని మనస్సులో అనుకొని, ఒకవిధమైన సంతోషంతో మేడమెట్లెక్కి క్లాసులోకి పోయినాను. నేనుపోయినాను అనటం ఒక శబ్దాలంకారం అనాలె. ఎందుకంటె పోయింది నేను కాదు. నా కాళ్ళు.

కుర్చీలో కూర్చునేసర్వంతరాలు చీమ చిటుక్కుమన్నా వినిపించేటంతటి నిశ్శబ్దంగావుంది. కూర్చునేసరికి నాకు పరమానందం కలిగింది. బ్రిటిషురాజ్యాన్ని ఏలే చక్రవర్తి సింహాసనం మీద కూర్చున్నప్పుడు ఆయనకు కలిగే ఆనందం నాకు కలిగిన సంతోషం ముందు తృణసమానము. జయసూచకంగా ఒక్క చిరునవ్వు నవ్వినాను ఉత్తరం క్షణంలో పిల్లలందరు ఒక్కమారు బెంచీలమీద ఢమఢమా అని వాయించినారు ప్రళయకాల సూచనార్థమైన పిడుగువలె ఆశబ్దము నాగుండెలలో మారుమ్రోగింది. ఆచిన్న చిరునవ్వు మెరుపుకు ఇన్ని ఉప

ములా? నాలోపము ఎక్కడుందో నేనూహించలేక పోయినాను.

సోక్రటీసువంటివాడు అవస్థలో పడ్డాను. సోక్రటీసుకు రక్కసి భార్య ఉండేదిట. ఒకరోజు ఆయన రావటంతోనే ఆమె తర్జన గర్జన భర్త్సనాది సాధనాలతో ఆయనకు స్వాగతమిచ్చి అంతతో కోపాగ్ని చల్లారక పోవటంమూలాన కుండెడు చన్నీళ్ళు తీసికొచ్చి ఆయన నెత్తిన పోసిందట. పాపము ఆయనకు ఎందుకు అట్లు చేస్తున్నదో తెలియదు. ఆయన నవ్వుతూ ఆ ఉరుములకు ఈ కొద్దిపాటి వర్షమేనా అని అన్నాడట. సహనశక్తి ఉంటే ఎట్టి అవమానాన్ని అయినా అట్లా సహించి వేయవచ్చు.

నాకు అట్లాంటి అవస్థేవచ్చింది. అందుకని నేనూ, ఆ చిన్న మొగపుర్రి ఇంత పెద్ద ఉరుమా అన్నాను. సోక్రటీసుభార్య ఏం చేసిందో తెలియదు. కాని నా కుర్రవాళ్ళుమాటకు మళ్ళా గొల్లులు కొట్టారు.

ఏమి చెయ్యాలిసింది ఆలోచించగా ఉపాధ్యాయ ప్రముఖులు ఏమిచేశారు అట్టి పరిస్థితులలో. చూడండి. ఒక ఆయన ఆస్ట్రేలియా భూగోళజ్ఞానము బోధిస్తూ ఒక సందర్భంలో Stamping is done in Australia అని చెప్పడం ప్రారంభించేసరికి పిల్లలు ఆ మాటవిని అర్థం అంకుకొని గంగబొల్లులు కొట్టారు. ఉపాధ్యాయుడు కొంచెముసేపు నిదానించి by asses అని అన్నాడట.

అటువంటి ప్రయోగము ఏదైన ప్రయోగిద్దామంటే ఏమీ

తోచక పోవడ మేకాక కాళ్ళు తేలిపోవటము మొదలుపెట్టినవి. నాభాగ్యమైనంతవరకు గాంభీర్యాన్ని కళ్ళల్లో నిలుపబెట్టి ఇంగ్లీషులో "నాకు చాల విచారముగా ఉంది" అనేసరికి అందరు ఏకగ్రీవంగా "చ్చోచ్చోచ్చోచ్చో" అని సానుభూతిని వెలిపుచ్చారు. ఇంతకంటె హీనావస్థ ఇంకేముంది?

ఏమి తోచక ఒకవిధమైన దురవస్థలోపడి నేనుకొట్టుకుంటుంటే ఇంతలో ఒక పెద్ద కుర్రాడు లేచినాడు. మీసకట్టు ఒక మోస్తరుగా అమరింది. స్ఫురద్రూపి. కాలు పొడగాటివాడు. వానిని చూచేసరికి నాహృదయంలో ఎట్టి చలనం కలిగిందో కాని మొఖం కళావిహీనం అయిపోయి అమృతము త్రాగిన వాడి ముఖంలాగ వికాసం పొందినదని మాత్రం నాకు తెలుసును.

ఆ కుర్రవాడు నా ముఖంవంక తేరపారచూచి, చప్పున క్లాసులోనుండి బైటకు పోవడం మొదలుపెట్టాడు. "ఏమోయి! ఆగు అల్లా పోవటమే? ఇక్కడున్న ఉపాధ్యాయుడి అనుమతి లేకుండానే? ఇదేమి విపరీతము?" అన్నాను నేను. ఆకుర్రాడు నదురు బెదురు లేకుండా "ఇది పెద్దక్లాసండి." అని ఠీవిగా నడచి పోయినాడు.

ఒక చిరునవ్వు నవ్వి అప్పటికి తప్పించుకొన్నాను. ఇంక ఏదో ఒక దౌర్జన్యం చేయకపోతే పిల్లలు హద్దుమీరి అల్లరి సాగించేలాగున్నారు. వాళ్ళపాఠము చెప్పడం మొదలు పెడదామంటే అది ఏమో నాకు తెలియదు. అడిగితే సక్రమంగాను

వినయంగాను చెప్పే స్థితిలో వాళ్ళు ఏమాత్రంలేరు. వాతావరణస్థితి ప్రమాదకరంగా ఉంది.

ఇవన్నీ అవగాహనం చేసికొని అమాంతంగా ఒక ఉపన్యాసము ఎత్తుకొని పెద్దపెద్ద మాటలు నోటినిండా పలుకుతూ, తడుముకోకుండా ఒక్కదమ్ముగ గంటకొట్టే పర్యంతం బిపిన్ చంద్రపాల్‌లాగ ఉపన్యాసము కురిపించాను. కొండపైటి జలపాతమువలె వచ్చే ఈ వాగ్ధోరణిచూచి మా వాళ్లు చల్లబడ్డారు. ముఖాలు వికసించినవి. కొత్తమాష్టరు గట్టివాడని మనస్సుకు నచ్చింది. నేనూ గండంతప్పి బైట పడ్డందుకు సంతోషించాను. ఆ సంవత్సరానికి ఆక్లాసులో అల్లరిలేదు.

## 3

### శిక్షా స్మృతి.

మొదటిరోజున నన్ను కొంచెం ఒత్తిచూచి ఉపాధ్యాయుని సత్తువ గ్రహించినారు. తరువాత వారము రోజులు నేను పాఠం చెప్పలేదు. ప్రతిదినము ఏదోయొక విషయమై గంభీరమైన ఉపన్యాసము ఇయ్యటంవల్ల వాళ్ళకు నాయందు కలిగిన ఉద్దేశాన్ని స్థిరపరచాను. ఆవిధంగా నా కష్టాలు గట్టెక్కినవి. కుర్రవాళ్లు నన్ను అర్థంచేసుకొన్నారు. నేనూ వాళ్ళ గుణగతాలు గ్రహించాను. మాయిద్దరిమధ్య కోపద్వేషాలు నశించి పోయి కాలము హాయిగా గడవటం మొదలుపెట్టినది.

అయితే ప్రతి సంస్థకూ, జాతికీ, బృందానికీ ఎల్లాగయితే కొన్ని హక్కులు ఉంటవో అల్లాగే విద్యార్థిబృందానికికూడా కొన్ని జన్మహక్కులున్నవి. మార్కులు బాగావేయాలె. పరీక్ష పత్రాలు కఠినంగా ఉండరాదు. ఇవి ముఖ్యమైనవి.

ఇవిగాక మరికొన్ని నిబంధనలున్నవి. పరీక్షలో కాపీ చేస్తుంటే ఉపాధ్యాయుడుచూచీ చూడనట్లు ఊరుకొని గుమ్మం దగ్గర నుంచుని పేపరు చదువుకొంటున్నట్లు నటిస్తూ పెద్ద మాస్టరు బెత్తంతీసుకొని రావటం కుర్రవాళ్ళకు తెలియపరచాలి. కుర్రవాడు ఆలస్యంగావచ్చినా, ఎప్పుడైనా ప్రమాదవశం చేత పాఠశాలకు రాకపోయినా ఉపాధ్యాయుడు గమనించరాదు. ఇటువంటివి అనేకంగా ఉన్నవి. వారి న్యాయచట్టము అంతా వివరంగా వ్రాస్తే ఈ చిన్నపుస్తకంచాలదు.

ఈ చట్టాలలో శిక్షాస్మృతిలోని ఒకటి రెండు విషయాలను మాత్రం ఇచ్చట మచ్చుకు చూపిస్తున్నాను. ఏఉపాధ్యాయుడైనా వ్రాయబడిన ఉత్తరములు లేక జవాబులు చూచి తక్కువ మార్కులు వేసినా, విద్యార్థి అనుకొనినన్ని మార్కులు వేయకపోయినా, వేసిదిద్దినా, దిద్దినట్లు అనుమానమున్నా, పత్రంమీద వేసి పెద్దపుస్తకంలో వేయకపోయినా శిక్షార్హుడు.

పైనచెప్పిన తప్పులకు రెండువిధములైన శిక్షలున్నవి. ఒకటి సామాన్యశిక్ష, రెండవది కఠినశిక్ష. వాలురే తప్పిదమునుబట్టి శిక్ష నిర్ణయించవచ్చును. శిక్షితుడైన ఉపాధ్యాయుడు. రాళ్ళు రువ్వుట, అతని పుస్తకములను తస్కరించి దహనముచేయుట,

అతని పేరు నిందావాక్యములతో సంఘటనముచేసి గోడపైన వ్రాయుట, అతని కేదైన విపరీతమైన పేరు పెట్టుట, క్లాసులో ఒకరుకాని, అందరుకాని అతనిని ఎదిరించుట మొదలైన తిర స్కృతులకు లోనగుదు. పిల్లవాళ్ళు సూక్ష్మబుద్ధి గలవాళ్ళయితే ఇంకను విచిత్రమైన తిరస్కృతులను కనిపెట్టి అట్టిశిక్షార్హుడైన ఉపాధ్యాయునిపై ప్రయోగించవచ్చును.

ఈశిక్షాస్మృతిలోకనవశిక్షకు అర్థం దండతాడనమే. క్లాసు లోని పిల్లలలో ప్రత్యేక వ్యక్తిగాని లేక అందరు కలసిగాని సక్రమమైనటువంటియు, ఉత్తమమైనటువంటియు మార్గము ననుసరించి పనిజరుపవలెను అని ఈవిధముగా వివిధనేరములకు విచిత్రమైన శిక్షలు శాసింపబడియున్నవి.

ఇట్టి చట్టములకు ప్రతి ఉపాధ్యాయుడు లోబడియుండాలని చెప్పటమే ఈప్రకరణం వ్రాయటంలో నాఉద్దేశం. అట్లు లోబడక చట్టతిరస్కారముచేసిన ఉపాధ్యాయులు అనుభవించ వలసినదంతా అనుభవించారు.

బంగారయ్యగారు మార్కులు వేయలేదట! రాత్రివేళ కొందరు కొంటెపిల్లలు ఆయన ఇంటికిపోయి, ఆయనను బయ టికి పిలిచి కొట్టదలుచుకొన్నారు. కాని పిలిస్తే ఆయన బైటి కెందుకొస్తాడు? అందుకని ఒక ఉపాయం ఆలోచించారు. బంగారయ్యగారి బావమరది బందరులోనున్నాడు. ఆయన వ్రాసినట్లుగా ఒక వుత్తరంవ్రాసి, అందులో అతడు రాత్రి బండికి వస్తాడన్నట్లుగా వ్రాశారు. పాపము ఆరాత్రి బంగా

రయ్యగారు కావమరది వస్తాడని అనుకొంటూ వుండంగానే "ఒరే బంగారూ" అని ఎవరో అస్పష్టంగా పిలిచారు. కుర్ర వాళ్లకు చదువు చెబుతున్న బంగారయ్యగారు "మా అన్నయ్య వచ్చేడేవు" అని గదిలోకి కేకేసి చప్పున తలుపు తీశాడు. పిలిచిన దెవరో చూచి గ్రహించే పూర్వమే నెత్తిమీదగుద్దుపడ్డది. ధడీపెడీ దెబ్బలు పడ్డవి. ఇంతలో అన్నయ్యగారు లోపలికి పోతున్న సంతోషంలో చెంబులో నీళ్లు తీసుకొని లాంతరుతో 'అన్నయ్యా' అంటూ వచ్చింది. ఆమె రావటంతోనే కుర్రవాళ్లు ఎక్కడివా ళ్లక్కడ పారిపోవటం చూచి గాభరాపడి 'అమ్మో, ఇదేమిటి, ఇదేమిటి' అని అన్నది. దూరాన నుంచి ఒకడు 'ఏమీ లేదూ అమ్మాయీ, బావగారనుకో'—

ఇది కఠినశిక్షక్రింద ఉదాహరణము.

సుబ్బారావుగారు పరీక్షలో కాపీచేస్తున్న కుర్రవాడిని కొట్టి నందుకు అతనికి "డబ్బా" అని పేరుపెట్టారు. ఆ నామము గోడలపై వ్రాయుట మేకాకుండా, ఊళ్లో అన్ని భాగములలో ఉండే ప్రజలకు వెల్లడి అయ్యేనిమిత్తం స్వేచ్ఛావిహారం చేసే ఆబోతుపై వ్రాయబడి బస్తీ పౌరులకు ప్రకటింపబడ్డది. ఆయన భార్య "పాలడబ్బా తేవాలండీ" అని అనటానికికూడా భయ పడేది. ఇది సామాన్యశిక్షకు తార్కాణము.

ఇట్లా శిక్షాస్మృతి ఘోషిస్తుంటే ఏ ఉపాధ్యాయుడు చట్టము నెదిరించి ప్రవర్తించగలడు? నేను క్రొత్తగా ఉపా ధ్యాయవృత్తిలో ప్రవేశించానని కాబోలు, ఒక పెద్దమనిషి

నాపైన కరుణాపూర్వంగా స్కూలుకు వచ్చి నన్ను చూచి "చూడండి, మీరు క్రొత్తగా వచ్చినట్టున్నారు. మా పిల్లలంతా మీ క్లాసులో ఉన్నారు. పాఠ్యాల విషయంలోను, పరీక్షా విధానంలోను కాస్త కనిపెట్టి వుండండి మీరు ప్రత్యేకించి చెప్పక్కర లేదు. రంగాచార్యులగారు, సుబ్రహ్మణ్యంగారు మొదలైన పూర్వోపాధ్యాయులు అంతా ఈ పాఠశాలలో పాఠాలు నేర్చుకొని పోయినారండీ" అన్నాడు. ఆయన చెప్పిన మాటలు మంచివే కాని, కొత్తయింట్లోకి క్రొత్తగా, ఎవరో ఇన్స్పెక్టర్లాగ భయంకరమైన కళ్ళున్నూ ఉండి కొంతమందిచేత గాడిదయని పిలువబడే పెద్దమనిషి ఇలా చిన్నవాడితో ఆప్యాయంగా మాట్లాడుతుంటే— నా ప్రాణాలు ఎక్కడున్నవో నకకొట్టుకొంది.

జీవితమంతా ఉపాధ్యాయవృత్తిలో గడిపినవారిని అడిగితే ఇట్టి చిక్కులను తాము అనుభవించామనే వారు చెబుతారు. వెంకటప్పయ్యగారనే ఒక ఉపాధ్యాయుని దినచర్య తీయండి. ఎట్టి విచిత్రానుభవాలన్ని గూర్చి వ్రాసినారో! ఈ పుస్తకంలో ప్రచురించటానికి అనుజ్ఞ ఇచ్చినందులకు వారికి వందనశతములు అర్పిస్తూ వారు వ్రాసిన విషయము ఇక్కడ చేరుస్తున్నాను.

పాఠశాలాంతర పరీక్షకు నేను పదిమంది కుర్రవాళ్ళను పంపలేదన్న కోపంతో బయలుదేరింది కుర్రవాళ్ళకూ నాకూ చెడ్డ వ్యవహారం. పరీక్షసమయంలో కొంచెము కఠినంగా ఉండటం దానికి తోడైనది.

ఈ రోజు పాఠశాలాధికారి పాఠశాలను చూచి గోడల పైన వ్రాతలున్నవని, పిల్లలు అసభ్యపు భాషలో ఉంటున్నట్లు తోస్తుందని అభిప్రాయం వెలిబుచ్చగా, నేను ఆ అభిప్రాయాన్ని పోగొట్టడానికి ఏమేమో చెప్పి, కుర్రవాళ్ళు చాలా మంచివాళ్ళు, కొద్దిమందిమాత్రం అల్లరిచేస్తున్నారని. వాళ్ళయినా నన్ను జూస్తే హడలిపోతూనే ఉంటారని. నా కనుమరుగున ఈపనులు జరుగుతూ ఉంటాయి. తప్పుజేసినవాడు నాకంటబడితే శిక్షకు లోనుచేస్తానని కారణాలు సౌమ్యంగా సమర్థించి, నా గౌరవాన్ని కాపాడుకొన్నాను.

సాయంత్రం జడ్జిగారింటికి వెళ్ళి నేను ఇన్స్పెక్టరుగారు నాతో జట్కాబండిలో వస్తున్నాము. గేటుదాటి నాలుగడుగులు వేస్తుండగానే, ఎవరో ఇన్స్పెక్టరు కుర్రకు వెనకనుంచి బండి ఆపుమని కేకేశారు. ఎవరో ఆపుతున్నారని బండివాడు బండిని నిలుపుచేశాడు. ఇంతలో పదిమంది కుర్రవాళ్లు బండిదగ్గర కొచ్చి తొంగిచూచి "ఒరేయ్, మన టప్పాయేరా! ఎవరో అనుకొన్నాము. టప్పాయిన్నా, ఇనపెట్టెనూరా" అని అన్నారు. అంతటితో ఊరుకోవచ్చునా! వాళ్లే ఆగకుండా "ఇనుము ÷ పెట్టె = ఇనపెట్టె అని ఏసూత్రం ప్రకారం అయిందిరా?" అన్నాడు. అది కర్మధారయ సమాసంరా అని వాళ్ళు దూరాన్నుంచి అనుకోటంకూడా మాకు వినిపించింది. ఇన్స్పెక్టరుగారు మాత్రం నవ్వారు. పన్నంటే అన్నారు. నా అధికారిని అన్నారే అని నాకు దుర్భరమైన

విచారం వేసింది. ఆయనమాటుకు ఒకటే నవ్వటం.

'ఈరోజు నాకు అన్నం బొత్తుగా సయించలేదు' అని ఆయన దినచర్యలో వ్రాసుకొన్నాడు. ఇది కూడా సామాన్య శిక్షకు ఉదాహరణమనే పాఠకులు గ్రహింతురుగాక.

నాగరాజుగారిని విద్యార్థులు, ఏదో ఆకాస్తా మంచిమాట చేసినప్పుడు ఆయనవెళ్ళి రామమూర్తిగారితో మొర పెట్టుకొని "అయ్యా, నేను ఉపాధ్యాయవృత్తి మానేస్తాను బతికేంగా గున్నేను. దెబ్బలు తిని మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని బడి మందిలో తిరిగేది" అన్నాడు. రామమూర్తిగారు సహజ గాంభీర్యంతో — "ఏ ముఖంతోనా? — ఉపాధ్యాయుడి ముఖంతో — అయితే ఎన్నిసార్లు నీవు దెబ్బలు తింటావు" అని సాగరసదృశమైన గాంభీర్యంతో అడిగాడు. నాగరాజుగారు పాపం కళ్ళు తేలుస్తూ "ఎన్నిసార్లు కూడానండి నాకర్థంకాలేదే!" అన్నాడు. అప్పుడు రామమూర్తిగారు గొంతు సవరించుకొని "ఓస్, యింతదానికే ఇంత! పిచ్చివాడా!, నిక్షేపంలాంటి ఉద్యోగాన్ని వదులుకొని నోట మన్ను కొట్టుకుంటావా? ఎవరుచెప్పారు నీకీసంగతి! ఎవరు చెప్పారంటా! అవమానమా! ఇటువంటివి పెట్టుకుంటె నెగ్గినట్టే! నాజీవితం ఆదర్శంగా తీసుకో. నన్ను జూచి ధైర్యం తెచ్చుకో. ఎందుకు పిచ్చిన ఏడవడం. కొట్టారు అంటావు? కొట్టింది ఎవరని? మొదట నన్ను నెల్లూరులో కొట్టారు. తరువాత గుంటూరు స్కూలులో పనిచేస్తుంటే అక్కడ కొట్టారు. అటు తరువాత

నూజివీడులో, తరువాత ఏలూరు, దెందులూరు, ఆత్మకూరు, అనకాపల్లిలలో కొట్టారు. విశాఖపట్నంలో సముద్రపుఒడ్డున పడేసికొట్టారు. రాజధానికి మూలపడి ఉందామని ఈ బరంపురము వస్తే ఇక్కడా కొట్టారుగదా! కాబట్టి దెబ్బలు తినటం ఈజీవితంలో సామాన్య విషయంగా ఎంచి ధైర్యంగా తిరుగు" అని రామమూర్తిగారు సలహా ఇవ్వడం నాకు తెలుసు.

కాని నేను జాగ్రత్తగా ఉండి కుర్రవాళ్ల ముందు అనురాగం కనపరచి, కథలు శిక్షలకు లోబడకుండా తప్పించుకొన్నాను. నమ్మరూ!

## 4

### లంగరాడీ ప్రకరణము.

పాఠశాలలలో తెలుగు పండితులకు ఖాత్రిగా గౌరవం లేక పోవటం, ఆక్లాసులో పిల్లలు విజృంభించి అల్లరిచేసి ఇతరక్లాసులలోకూడా పనిజరుగకుండా చేయటం అందరికీ తెలిసినవిషయమే. ఇంగ్లీషుక్లాసులో నోరెత్తి రెండుమాటలు మాట్లాడలేనిగుంటడికి తెలుగు క్లాసులో వల్లమాలిన తెలివి వస్తుంది. ఇతర క్లాసులలో బెంచీలతోపాటు నిర్జీవ ప్రతిమలుగా ఉండేవాడు ఈక్లాసు వచ్చేసరికి సజీవుడై గొంతెత్తి ఉపన్యాసాలు ఇస్తాడు. అంతేకాకుండా ఇంగ్లీషు క్లాసులో మూగవోయిన అతని సరస్వతి తెలుగు క్లాసులో ఛణక్ మని నాట్యం చేస్తుంది.

ఇటువంటి అవస్థలన్నీ చూచి మా ప్రధానోపాధ్యాయుడు తెలుగుయందు అభిమానంగల నన్ను తెలుగు పాఠాలను చెప్ప టానికి నియమించినారు. ఇంగ్లీషు భాషాపండితులు తెలుగు చెబితే అభినివేశం అన్నది ఉండదని, బోధన నూతన పద్ధతు లను అనుసరించి ఉండి సుగ్రాహ్యమై సాఫల్యానికి మార్గమవు తుందని ఆయనగారి ఊహ.

నేనూ తెలుగుభాషయందుండే అభిమానంవల్ల తెలుగు పాఠాలు చెప్పటానికి ఒప్పుకొన్నాను నాకు భాషలో పాం డిత్యంలేదు. కాని పరిచయం మాత్రం ఉంది. కాబట్టి ఇంటివద్ద చదువుకొనివెళ్ళి బోధించలేకపోతానా అని అను కొన్నాను.

నాకు తెలుగులో పాండిత్యం లేదని వ్యాకరణం క్షుణ్ణంగా చదివి యుండలేదని ఎట్లా తెలిసిందో మరి; కొందరికి తెలిసింది— తెలిసిందని నేననుకొంటాను. నిజానికి, వ్యాకరణంతో పరి చయం కలుగజేసికొన్నాను గాని పరీక్షకు నిలబడలేను. ఎప్పుడు చెప్పవలసినమాత్రం అపుడు నేర్చుకొని పోదామని మనస్సు లో సంకల్పించుకొన్నాను. అసలు రహస్యం అదీ.

అయితే ఆరోజున ఆ పొడగాటి కుర్రవాడు వచ్చి "లంగూ డీ" అంటే ఏమిటండీ అని నన్ను అడిగినదాకా నాకు వ్యాకర ణపరిభాష రాదని నేననుకోలేదు. అతగాడొచ్చి వినయంగా "మాస్టారూ! లంగూడీ అంటే ఏమిటండీ" అని నన్ను అడి గాడు. "లంగూడీ! లంగూడీ ఏమిటోయి? అయినా

ఇప్పుడు ఆవిషయం తెచ్చి పాఠం పాడుచేస్తావేమి, "సమాసంబు నం బ్రాతాదులఁ దొలియచ్చు మీఁది నక్షరంబులకెల్ల లోపంబు బహుళంబుగా నగు' అనే సూత్రం అర్థం అయిందా అన్నా." "అయిందండీ మాస్టారూ! ఇప్పుడు నేనడిగిన సంగతి వ్యాకరణసంబంధమైనది కాదేనండీ" అని వినయము ఉట్టి పడుతూ ఆ కుఱ్ఱవాడు విషయాన్ని విన్నవించాడు. వ్యాకరణం నేను బోధిస్తున్నప్పుడు తత్సంబంధమైన విషయాలు వచ్చినప్పుడు సరియైన సమాధానం చెప్పటం నాకర్తవ్యమే అని క్లాసులో కుఱ్ఱాళ్లు అంతా అభిప్రాయపడ్డట్టు వాళ్ల ముఖలక్షణాలవల్ల నాకు బోధపడ్డది. "సరే. ఆమాట నీకు ఏ వ్యాకరణంలో వచ్చింది?" అన్నా. "తా. వెంకయ్య వ్యాకరణం చదువు తుంటె ఆమాట వచ్చిందండి. అర్థం తెలియక అడిగానండి" అని ఆకుఱ్ఱాడు అన్నాడు.

ఇదివరకే నాకేదో వ్యాకరణం క్షుణ్ణంగా రాదని అనుమాన పడుతున్న పిల్లలముందు వ్యాకరణపరిభాషలో ఒక్క పదానికి అర్థం చెప్పలేకపోతే నా గతి ఏమవుతుందా అని కొంచెం ఆలోచించండి. అందులో ఇదివరలో ఒకసందర్భములో వాళ్ళతో నేను చిన్నయసూరి, సుప్రార్థప్రకాశిక, ఆంధ్ర శబ్దానుశాసనము, ప్రౌఢవ్యాకరణము, త్రిలింగ లక్షణము, అధర్వణకారికలు మొదలైన గ్రంథాలు చదివియున్నానని చెప్పాను. అప్పుడే పిల్లలు ఒకరిమొఖం ఒకరు చూచుకొని తలలొంచుకొని ముసిముసినవ్వులు నవ్వుకొన్నారు. ఇపుడు తా. వెంకయ్య

వ్యాకరణంలోని పదానికి అర్థం చెప్పటానికి నీళ్ళు నమిలితే ఆ పిల్లలు నాకేమి రాదు అనుకోవటమే కాకుండా, వాళ్ళ భాషల్లో, సారకాయలు సరికాదు, అనుకొంటారేమో అని భయంవేసింది.

నాకే కాదు, ఈ పుస్తకం చదివే మహాశయుడ్ని, వ్యాకరణశాస్త్ర విశారదుడైనవాడ్ని, ఎవరైనా ఇట్టి ప్రశ్న వేస్తే భయం వేస్తుందా వేయదా చెప్పండి. "ఆంధ్ర వ్యాకరణ బోధనోపక్రమణంలోనే పెల్లుసుగా పైబడవలెనా" చెప్పండి. ఎంత సేపు ఆలోచించినా, వ్యాకరణ క్షేత్రాన్ని ఎంత తిరగేసినా అటువంటి పదము విన్నట్టే జ్ఞాపకం లేదు.

తెలిసినట్టు నటించుకొందామను "అగ్గాయి" సేపు చెపుతాను. ఇప్పుడు ఒకనిమిషంలో బోధపడ్డట్టుంటుంది. గంటకొట్టుతున్నారు చూశావా? (అదృష్టవశాత్తూ గంటకొట్టారు.) అని ఆసమయానికి యుక్తియుక్తంగా తప్పించుకొన్నాను. మర్నాడు మళ్ళీ వాడు జ్ఞాపకం ఉంచుకొని అడగడని మొండి ధైర్యం.

అయినా ఎందుకైనా మంచిదని ఆ రోజురాత్రి అంతా, తా. వెంకయ్య వ్యాకరణం ఆద్యంతం ప్రతివాక్యమూ శల్య పరీక్ష చేస్తూ చదివాను. ఆపదం ఎక్కడా కనుపించలేదు. మరునాడు శాస్త్రిగారిని అడిగా, ఏదైనా సంస్కృత వ్యాకరణ సంబంధమైన పదమేమోనని. ఆయన చాలసేపు ఆలోచించి "ఇటువంటి పదము ఎక్కడా లేదండి. వాడు మిమ్మల్ని వేళాకోళం చేస్తున్నాడేమో' అని అన్నారు. నన్ను అంటే ఇంగ్లీషుభాషాపండితుడ్ని వేళాకోళం చేస్తున్నారనే మాట వినే

సరికి మనస్సులో వేళాకోళానికి వెక్కిరింతలకు నే నేమైనా మామూలు తెలుగు పండితుండా అనే భావం పరుగెత్తుతూ ఉపశాంతికి కారణమైనా, శరీరం కాక ఎక్కనే ఎక్కింది. సాటి ఉపాధ్యాయుడిని ఏమీ అనలేక గుటకలు మ్రింగి క్లాసులోకి పోయి, ఆమాటసంగతే మరచిపోయినట్టు నటిస్తూ పాఠం మొదలుపెట్టి చెబుతున్నాను. నేను ఊరుకొన్నా వాడు ఊరుకో లేదు. వాడెందుకు ఊరుకొంటాడు? వాడు తార్తారు వంటివాడు.

వెనుక రష్యనులకు తార్తారులకు యుద్ధం జరిగింది. అనేక యుద్ధాలలో జయించిన రష్యనులు సాహసగర్విష్ఠులు. కాని ఆ యుద్ధంలో రష్యనులే ఓడిపోయి వెనుగెత్తటం [illegible] పెట్టి నారు. తార్తారులు వెంబడించినారు. కొంతదూరం పోయిన తరువాత రష్యను సైనికుడొకడు తన సేనానితో "తార్తారుని పట్టుకొన్నాను. వెంటనే వచ్చి నాకు సహాయం చేయవలెను" అన్నాడు. సేనాని [illegible], "మంచిది. ఆగటానికి వీలు లేదు. వాడిని లాగుకొనిరా" అని గర్వంతో అన్నాడు. రష్యనుడు మళ్ళీ, "వాడు రావటంలేదు. నీవు రావాలె" అని పెద్దగా అరచాడు. సేనాని "ఒరే, ఆగటానికి అవకాశం వీలులేదు. వాడిని వదిలేసిరా" అని ముందునుంచి కేకేశాడు.

"నేను వదలినా నన్ను వీడు ఏమాత్రం వదలటంలేదు" అని వెనుకనుంచి రష్యనుడు ఎలుగెత్తి అరచినాడు.

ఆ విధంగా ఆకుర్రాడు నన్ను వదలక మళ్ళీ [illegible] రమ్మే సరికి నా ప్రాణం విసుకెత్తింది. దాక్షిణ్యంగా వాడిని కూచో

బెడితే నాగౌరవానికే నష్టం. కొన్నిమూలాలలో అప్పుడే గుసగుసలు నెకిలి నవ్వులు బయలు దేరినవి. ఏమిచేసే ! "సరే, ఆ వ్యాకరణం ఇక్కడ తీసుకొచ్చి, ఆమాట ఎక్కడుందో ఒక మాటుచూపించు" అన్నా.

నాకు నిజంగా వేళాకోళానికే అడిగినట్లయితే యిప్పుడు దివిటీముందు దీపం అయిపోతాడని నాఉద్దేశం. కాని వాడు నిజంగా పుస్తకం పట్టుకొని రావటం చూసేసరికి, నాగుండె కొట్టుకొందో, కళ్ళు కాంతివిహీనం అయిపోయినవో, ఏమైందో మీరు ఊహించుకోండి.

తీసుకొచ్చి పుస్తకం ముందు పెట్టాడు. అప్పుడు ఒకకొత్తపెత్తు ఎత్తి "పుస్తకం నేను పుస్తకము. దీని నిండ తప్పులే" అని తప్పించుకొనే మార్గాన్ని తెరిచియుంచుకొని "ఎక్కడుందిరా ఆమాట" అని అసలు విషయానికొచ్చాను.

వెంటనే వాడు పేజీ తీసి వేలు పెట్టిచూపాడు. వాడిమాట నిజమే ! లంగూడి అని ఉంది. ఇందాక తెల్లబోయిన వ్యాకరణ విశారదులూ, కౌముదిని తలక్రిందుగా అప్పజెప్ప ప్రజ్ఞగల ఆచార్యులూ, (ఈసంబోధన ప్రథమ మీచెవులకు కొత్తేమో వినండి) లంగూడి పదం వ్యాకరణ పరిభాషలో చెప్పుకోండి. మా కుర్రాడు చూపించిన సంగతి చూడండి అ, ఆ, ఇ, ఈ, లంగూడ్, అనే వాక్యం ! అది.

అవునవును, మా హైస్కూలు విద్యార్థి విషయమై మీకిప్పుడే ఉదాసీనభావం కలిగిందని తోస్తుంది. అక్కరలేదండి,

నాటకంలో మొదటిపద్యానికి నాంది యని పేరని అందరికి తెలుసుకదా! దానిపేరు వారి సంస్కృత నాటక రచనా సంప్రదాయాన్ని అనుసరించి నట్యాగృహంలో సంభాషించే సూత్రధారుడు వస్తాడాయె! ఈ రెంటికి ముడిపెట్టి దాంపత్యము కూర్చి నాంది యనునది సూత్రధారుని భార్య అని వ్రాసి నాటకానికి సంబంధంలేని నాందిని ఒక ఇంటిదాన్ని చేసి ఇంత పసుపూ కుంకుమా, ఇప్పించిన కాలేజీ విద్యార్థిచేత మెప్పునొంది భ్రాతృత్వము స్వీకరించిన, మా గురువారి ఉపజ్ఞకు చదువరులు జోహారులు చేయకపోవటం వట్టి అన్యాయం.

## 5

### వ్యాకరణబోధ.

"సర్వవిశ్వ కతర కతమ చ ఉభయద్వినేము సమ పూర్వపర అవర దక్షిణ ఉత్తర ఏతత్ కియుతు త్యాదయః సర్వాదీని శబ్దాని సర్వనామసంజ్ఞాని స్యుః" అని సర్వనామాలకి నిర్వచనంచేసిన వ్యాకరణకర్తను ప్రశ్నించుకొని తెలుగు పాఠాలుచెప్పే ప్రాముఖ్యతకు ముడివేసుకొని మా పిల్లలకు సర్వనామ పదవ్యుత్పత్తిని గురించి చెప్పి దాని ప్రాధాన్యాన్ని గురించి బోధించి దాని ప్రయోజనాన్ని గురించి వివరంగా వ్యక్తపరచి ఇంకా నిదర్శనంగా ఉండటానికి ఏ రామకథో మొదలుపెట్టి రామాయణమంతా రాముడూ రాముడు అన్న నామవాచక

పునశ్చరణతో నింపేస్తే అది రామకోటిలాగుండి మోక్షప్రద మైతే కావచ్చుకాని వ్యాసంమటుకు ఎంతసొంపుచెడి యుంటుందో చూపి వ్యాసరచనలో సర్వనామము యొక్క వాడుకవల్ల వ్యాసానికి జిలుగులు ఎట్లా దిద్దవచ్చునో కనబరచాను. పిల్లలందరికి చక్కగా విషయం మనస్సుకు ఎక్కినది అందులో సందేహం ఏమీలేదు.

అయితే ఆ విషయం వాళ్ళ బుర్రల కొట్టంలో వైపరీత్యమేమీ లేదు కాని, వాళ్ళ మనస్సులలో అది పొందిన పరిణామమే విచిత్రము. ఆ వెనుకగా టెక్కరాము లేచి ముఖంమీద పడుతున్న జుట్టును పైకి లాగుతూ తెలివిపిల్ల ఒకడు నిక్కిన శిరోజాలను చేత్తో తోసేస్తూ "ఆ వాడు ఎవడు అని నేను అనలేదు సర్వనామాలు; లేకపోతే ఒకసారి వుండేదే కొంచెం కష్టం. మాలోనే మేము సంభాషించేటప్పుడు వాడంటే మాకు ఆ వాడు ఎవరో తెలుస్తుందే! అది కూడా సర్వనామమేనండీ" అన్నాడు. ఆ ప్రశ్న వినేసరికి అప్పటికే భయకుతూహలాలు మహాకృతిగా నా మనస్సులో పెరగటం మొదలుపెట్టినవి.

ఇంతలో వాడు వేసిన ప్రశ్న స్పష్టంగా బోధపడకపోవటంచేత నాకు అర్థంకాలేదు అనుకొని కాబోలు "అదికాదండీ మాస్టారూ! ఇప్పుడు ఒకాయనకు చిట్టిగారు అని పేరుంది అనుకోండి, ఫలాని ఆయనకు చిట్టిగారెలంటే యిష్టము. 'ఫలానా ఆయన చాలా మంచివాడు' అని అనకుండా, 'చిట్టిగారె చాలా మంచి వాడు' అంటే, రెండు వాక్యాలలో చెప్పవలసిన భావం ఒక్క

వాక్యంలో ఇముడటం కాక, చిట్టిగారె అనేపదం సర్వనామము ఇచ్చే ప్రయోజనాన్ని ఇస్తుంది కాదండీ. ఇవికూడా సర్వనామాలేనాండీ" అని కళ్లల్లో తెలిపి సత్కృతంగా వెలిగించుకొంటూ అన్నాడు. అప్పటికి నాభయాలన్నీ భయసంజీమూతాలలాగు నన్ను ఆవరించుకొన్నాయి. "నాకు చిట్టిగారెలు ఇష్టం అనేసంగతి పిల్లలకేమైనా తెలిసిందా చెప్మా" అని నాలోనేను పళ్లు బిగబట్టుకొని అనుకొన్నాను. తెలిసే అట్లా చేస్తున్నారని అనుమానపడగాను చట్టి నేను గ్రహించుకోవలసి వచ్చింది కాని అప్పట్లో ఏ కాలన్నీ కళ్లల్లో నిలబెట్టి "ఒకే అర్థాయి, ఈ ధాతు యుష్మదస్మచ్ఛబ్దంబులమీద దక్క ఉండదు వేర్ల ఉకారాలైకాంత శబ్దంబులకు ప్రతీమాషష్ఠుల ఇకారోకాం చకారాంబులు నిషేధంబులు" అని అప్పర్ణకాకలలో ఉంది. వాడే నవ్వు చెప్పింది ఎట్లా సరిపోతుంది? తెలిసిందా?" అని వ్యాకరణ సన్నిహితకుమ్మల్లె ఒక్కబిగువున సూత్రాన్ని ఊదేసి "నీకు ఈమాత్రం తెలియదా" అనేభావాన్ని, "నాకెంత పాండిత్యపటిమ ఉందో చూశావా!" అని ప్రకటించే భావాన్ని తనలో జోడించుకొన్న ఒక్క చిరునవ్వు నవ్వేసరికి, ఏమీ తెలియని కారణంచేత కామాలు అందరూ వాడివంక చూచి "మాడావులే ఊరుకో" అన్నచూపులు చూశారు.

అల్లా దార్గన్య చేసి ఆరోజు అవమానాన్ని తప్పించుకొన్నా. ఆబంగాలు దేసిన కొంటెతనం, దానికి సహజమైన పరిణామాన్ని పొందనే పొందింది. మర్నాడు బోర్డుపైన గారెలబుట్టబొమ్మ

గీశాను. దానిమీదా చిత్రాలున్నవి. బొమ్మలమీదకు బాగా వుంటే నాకు కోపంవచ్చే విధంగా కాకపోతే దానికి నాటికి పొంగి మాటల్లో చెప్పలేను. అయినా కళా నైపుణ్యాన్ని లోలోన మెచ్చుకొని గుటకలు మింగి ఊరుకొన్నాను. అటు పైని వారంరోజులు గడిచిన తరువాత ఒకరోజు నేను వ్యాకరణం చెబుతూ, "కఱు-చిఱు-కడు-నడు-నిడు శబ్దముల ఱడల కచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు" అనే సూత్రాన్ని సని విద్యార్థులకు స్పష్టంగా బోధపరుస్తూ ఉదాహరణ క్రింద 'కుఱు+ఉసురు=కుట్టుసురు, చిఱు+ఎలుక=చిట్టెలుక, నడు+ఇల్లు=నట్టిల్లు, కడు+ఎదురు=కట్టెదురు' అనునవి ఉదాహరించి శ్రమపడి చెబుతుంటే అంతా చెవులు నిక్కబొడుచుకొని వింటున్నారు. ఇంత నిశ్శబ్దంగా ఉండటం ఏదో ప్రళయ సూచనే అని నేను అనుకొంటూ ఉండంగానే మళ్లీ ఆవాడు గూటి శంకరాయుడు లేచి "సార్! చిఱు+గారె=చిట్టిగారె అవుతుంది గదండీ" అన్నాడు. అర్జునుడు కర్ణుడిపైకి సర్వాస్త్రము ప్రయోగించునప్పుడు చూపిన మాన్యులలో "సర్వనామాలలో తప్పినా, సంధిలో తప్పలేమురా బాబూ నాకీ చిట్టిగారె సంధానం" అని అనుకొని ఏమీచేయలేనప్పుడు మెదలకుండా ఊరకోవాలె అనే రాజనీతిని స్మరించాను.

ఆరోజునుంచీ చిట్టిగారె అనే పదం నాకు హర్షం అయిపోయి నాకున్న బిరుదులతోపాటు చేరిపోయింది. బిరుదులన్నిటిలోను అదే గొప్పదైనట్లూ, దానికున్న ప్రాముఖ్యం

దేనికీ లేనట్లూ, వాళ్ళు నన్ను 'చిట్టిగారి సూపాష్టాకు' అని పిలుస్తారట. నా ముఖం ఎవరూ అనకపోయినా నాకున్న సర్వనామం అని సర్వనామము అంటె సత్తా నిరూపించే నామము. ఇదీ నా గురించి వాళ్ళు ఇచ్చిన వ్యాచనము.

ఇటువంటి సర్వనామాలు అనివార్యంగా వస్తవి మాసను. నల్లగా ఉంటే కాటికాకి అంటారు. ఎర్రగా ఉంటే దొండపండు అంటారు. పాలిపోయి తెల్లగా ఉంటే సున్నపు పిడత అంటారు. సన్నగా ఉంటే పీచు అంటారు. లావుగా ఉంటే బాయిలర్ అంటారు. బొజ్జ పెద్దదైతే కూష్మాండం అని, పొట్టిగా ఉంటే మొట్టికాయ అని అంటారు. కళ్ళు పసుపైతే కలుగోదిపక్షి. ఒకకన్ను గుడ్డి అయితే శుక్రాచార్యి. పాఠం బిగ్గరగా చెబితే డప్పు, మెల్లగా చెబితే బోరు. గబగబా నడిస్తే మెయిల్, మెల్లగానడిస్తే స్నెయిల్. కాబట్టి ఎట్లావున్నా ఒక పేరు అంటుకుపోతూంటుం.

అయితే ఈ పేర్లు తీసడం పిల్లలతో పాటు సరదాగా తిరుగుతూ, వాళ్ళకు చనువు సంపాదించగలిగే మాట తలపెట్టని వాళ్ళవిషయంలో మాత్రం నిషేధము. ఏదో చెప్పి చెప్పక తప్పించుక తిరిగే మాష్టర్ల విషయంలో బహుళంగా కాని కష్టపడి చెప్పేవాళ్ళవిషయంలో మాత్రం నిత్యం!

కొత్తసూత్రాలు కల్పించటంలోకి కూడా మా కుర్రాళ్ళ జ్ఞానం వ్యాపించింది. 'నామంబులకు సమానమైన యర్థంబు స్ఫురించు వేరొక శబ్దంబు తత్సమంబు' అని సూత్రం చేశారు.

జానకిరామయ్యగారికి తోటకూర ఇష్టము. కాబట్టేనేమో, తోటకూర మాస్టారూ అన్నప్పుడు జానకిరామయ్యగారి పేరు తప్ప ఇంకో పేరు స్ఫురించదు. కాబట్టేన్నో తోటకూర అనే శబ్దం తత్సమమైంది. చిట్టిగారె, పులిహోర, గోంగూర, కంది పచ్చడి, సొరకాయ, సాంబారు, ముదలైన శబ్దంబులు కొన్ని కొన్ని వ్యక్తులయెడ తత్సమశబ్దాలైనవి.

ఇట్లు సర్వనామసూత్రములో బయలుదేరిన కొంటెతనం తత్సమసూత్రాలలో ప్రవేశించి తద్భవసూత్రాలలోకి పాకింది. "వర్ణలోప వర్ణాగమ వర్ణవ్యత్యయములచే దద్భవంబులగు" అనే సూత్రం వాళ్ళ మనస్సుకు పట్టిన తరువాత, అది వాళ్ళ కల్పనాశక్తులకు ఉత్తేజం కలుగజేసింది కాబోలుమరి. మాస్టర్ల పేర్లు, ఆ లోప ఆగమ వ్యత్యయాలను పొంది తద్భవరూపాలతో మాత్రమే సంచరించుచున్నవి. శుద్ధిగచిచ్చు, ప్రకాశమ్ పగడము, రత్నం అందము, అయినట్లుగానే నరసింహం నరుసు, జానకిరామయ్య జాన్కి అనే రూపాలను పొందటం మొదలు పెట్టినవి. నా తోటి ఉపాధ్యాయుల పేర్లూ, నా పేరూ, నా స్నేహితుల పేర్లూ మా రీజనాధికారి పేరు, చివరకు తెల్సుకొంటే గుండెకొట్టుకుంటుంది. మా ప్రధానోపాధ్యాయుడి పేరుకూడా ఆ వర్ణలోప ఆగమ వ్యత్యయాలకు లోనగునట్లు చేయటమే కాకుండా వాటిని గోడలమీద వ్రాయటం మొదలుపెట్టారు మాకుర్రాళ్ళు.

నేను వేసిన వ్యాకరణబీజాలు మొలకలెత్తి మహావృక్షాలై

ఇట్టి విపరీతపు ఫలాలను ఇస్తానని కలలోనైనా అనుకోలేదు. ఐతే మాకుర్రవాళ్ళ తెలివితేటలకు ముఖ్యంగా వాళ్ళకు పేర్లను కల్పించటంలోగల ప్రజ్ఞకు నేను లోలోన ఆనందించాను. అయితే మా ఉపాధ్యాయులలో పేదగుండె కలవాళ్ళు, నా తెలుగుబోధనవల్ల నాకిక మారుపేర్లు పెట్టటం సహించలేక ప్రధానోపాధ్యాయునితో చెప్పుకొన్నారు.

ఈవిషయం పెద్ద అధికారివరకూ వెళ్ళించని నాగుండె గుభే లుమన్నది. ఆయన మంచి పుస్తకాలలో ఎప్పుడూ ఉండాలని ప్రయత్నించేస్తున్న నేను, ఆయనసే నాకు జీవనాధారం కల్పించిన దేవుడని నమ్ముయున్న నేను, నా అనుంగు పుత్రుని మా ప్రధానోపాధ్యాయుని పేరుతో కాని ముద్దుపెట్టుకోని నేను, నా ఉదరపోషణకోసం, నా ఉద్యోగం స్థాయిత్వం కోసం ఈ పని చేయడానికి ఒప్పుకొన్న నేను, నేను నేనని కోడి ఉపాధ్యాయులకు తెలిసిన నేను ఈమాట విని విధిని నిందించుకొని ఉద్యోగానికి నీళ్ళు వదలుకొని దరిద్రదేవతను ఆహ్వానించుకొన్నాను.

మా ప్రధానోపాధ్యాయుడు మర్నాడు నన్ను పిలిపించాడు. ఆగదిలోకి పోవటం అంటే నాకు యమలోకంలోకి మహానరక బాధలు అనుభవించటానికి పోయే జీవుడికిమల్లె, గాలి తాకుడుచే రావియాకువలె, కంపించిపోయినాను. ఏదో ఇంత కలో అంబలో త్రాగి బతకకుండా నాకు ఈఉపాధ్యాయవృత్తి ఎందుకొచ్చింది? వచ్చిందనుకో! ఈవ్యాకరణ బోధన ఎందుకిచ్చారు? ఇచ్చారయ్యా ఈకుర్రాళ్ళు యిల్లా విపరీత పోకడలు పోవటం

ఎందుకు? పోతేమటుకు ప్రధానోపాధ్యాయునికి ఎందుకు తెలియాలి? అని యింతసేపు పరితాపం పొంది, ఆ ఆపదనుండి తప్పించమని శ్రీకృష్ణుణ్ణి ప్రార్థిస్తూ, "లావొక్కింతయు లేదు, ధైర్యము విలోలంబయ్యె" అనే పద్యం చదువుకొంటూ, అడుగడుగుకూ, రాధామాధవుణ్ణి ధ్యానం చేస్తూ ఆయన గదిలోకి వెళ్లాను.

అయితే శ్రీకృష్ణభగవానులు ఆ మృదుహృదయంలో పూరి ఆయనను నాకు ప్రసన్నవదనుణ్ణిగా చేశారు. నేను పడ్డ అవస్థ అంతా వట్టి విభ్రమము. ఈ పేస్టు పెట్టటం గురించిన కథ అంతా ఆయన విని ఆనందించి తెగనవ్వి అయ్యా, ఈ వృత్తి వృక్షాన్ని ఆశ్రయించుకొన్న పక్షులు ఈసంఘటనలు. మనం వాటిని తరిమివేయలేము. అవి అట్లా ఉండటమే ఆనందం. కపాలంమీద తుమ్మెద వ్రాలుతుంది. భ్రమరముయొక్క కాళ్ళ తాకిడిచే పుష్పానికి తాత్కాలికంగా బాధ కలిగినా ఆ తుమ్మెదవల్ల పుష్పానికి శోభే కలుగుతుంది. అట్టి పుష్పమే చిత్రకారుని సృష్టిలో సంపూర్ణమైన సౌందర్యముతో కూడిన వస్తువ అని నాకు నచ్చచెపటమే కాకుండా, ఉపాధ్యాయ వృత్తిలో ఇదియొక మాధుర్యం అని అందరికి తెలిసేటందుకోసం ఏ వ్యాకరణ పరిశీలన ప్రకారం ఏ పేరు ఎట్లా మారింది అంటే నరసింహం నరసుగాను, వెంకయ్య వెంకాయగాను, ఉమా మహేశ్వరరావు ఏమీరా రామేశ్వరరావుగాను, రాజారావు గాబారావుగాను, వరదాచారి బురదాచారిగాను ఎట్లెట్లు మారినవో,

వ్యాకరణలక్షణాలలో ఓడించి, విషయానుక్రమణికలతో సహా ఒక లిస్టు తయారుచేయుమని ఆయన నాకు చెప్పి 'బతికానురా బాబూ' అని నేను నవ్వుతూ ఉంటే, తన పేరుకూడా ఆ చిట్టాలో వుంచి తీరాలని చెవులో ఆన పెట్టాడు మహానుభావుడు రసజ్ఞుడు ఆయన. ఆఖరుమాటలు ఏమిటంటే ఈ అల్లరి ఆఘుష్టంలో ఆగక సమాసప్రకరణంలోక వాకి ఇద్దరు ఇద్దరి మేస్టర్ల పేర్లు కలిసి ద్వంద్వసమాసంగా తయారైనవి. వట్టి రోజుల్లో ఉపాధ్యాయజీవితమాధుర్యాన్ని అవి వేయినోళ్లతో సాటుతూ ఉన్నా ఇన్స్పెక్టరు వచ్చినరోజులలో మాత్రం గోడలపై వేసుబడు సున్నపుపూతయొక్క తెలుపులో నుంచి అసలు రూలు తొంగి చూస్తూఉంటవని.

# 6

## వాళ్లు—వీళ్లు

౧

అసలు ఈప్రకరణానికి 'వారు వీరు' అని నామకరణం చేద్దామనుకొన్నాను. 'వారు' అనేసర్వనామము ఒక యాభా ర్థంలో వాడుతున్నాను. మావారు అంటే భర్తకు, మా వాళ్లు అంటే భార్యకు ఎల్లాయాధమో, వారు అంటే అధికారి వర్గానికి, వీళ్ళు అంటే మాపిల్లలకు యాధమని గ్రహించగల

రని విశ్వసిస్తున్నాను. అయితే పిల్లకాయలవిషయంలో వీరు అనక సాధారణంగా వీళ్లు అంటాను. అందుకని ఆమాటే తీసుకొని దానికి 'వాళ్లు' అనే మాటను జోడుచేసాను. అధికారులూ బాలురూ కూడా మమ్మల్ని ఎల్లా అర్థంచేసుకొంటారో, మేము చేసిన పనులను ఎట్టి సంకుచితమైన దృష్టితో చూస్తారో, వాటికి ఎట్టి అర్థాంతరాలు కల్పిస్తారో, ఎట్టి విపరీత పరిణామంలో వారి మనస్సులకు పటుత్వాన్ని చూపేందుకై సాహసిస్తున్నానని సమదృష్టిగలమీకు విన్నవిస్తున్నాను.

వాళ్లల్లోకెల్లా మా అధికారి మా మేనేజరు. ఆయన ఉన్నత విద్యను గరపే పాఠశాలను స్థాపించి ఎంతో కష్టపడి నడుపుతున్నారు. పూర్వకాలము ఏ చెట్టుక్రిందనో ఉండేది సర్వశాస్త్రాల సహితము. విద్య ఉచితమే కాక 'మహావిద్యాపావస్తా' అనే అధ్యయనము ప్రారంభించేస్థితి పోయి, విపరీతపరిస్థితులు వొచ్చినవి. ఇట్టి........స్థితులలో ఒక పెద్ద పాఠశాలను పాలించటం కష్టతరమైన విషయము.

మా అధికారి బహానేర్పుగా వ్యవహారం నడుపుతూ సొమ్ము ఎన్నివిధాల రాబట్టాలో అన్నివిధాల రాబట్టి ఎంత తక్కువ వ్యయంచెయ్యాలో అంతే చేస్తాడు. ఉపాధ్యాయులను నియమించటంలోను, తక్కువజీతాలకు బేరం పైసలు చేయుటంలోను ఎటువంటి అసమాన ప్రజ్ఞఉందో పాఠకులకు బోధపడ్డదికదా! ఇక ఉపాధ్యాయులకు సంవత్సరం సంవత్సరం జీతాలు ఎక్కువచేయటం అనే ఆచారం అక్కడ తొలగిం

చారు. ఆయన ఇచ్చింది పుచ్చుకొని సంతోషించమని బోధిస్తారు.

సంవత్సరం పనిచేసిన తరువాత ఒకటో రెండో రూపాయలు ఎక్కువ జీతం యిస్తే వుపాధ్యాయులకు నూతనోత్సాహం కలుగుతుందనీ, పాఠశాలపట్ల గూడా అభిమానం పట్టుదల కలుగుతుందనీ, ఏవో కొన్ని సంవత్సరాలు పనిచేస్తే భవిష్యత్తు సౌఖ్యావహంగా ఉంటుందనే ఆశ ఉంటేనేకాని ఉపాధ్యాయుడు కుతూహలంగాను ఉత్సాహంగాను పనిచేయలేడు అనే విద్యావిధాన శాస్త్రజ్ఞుల మాటలలో ఆయనకు బొత్తిగా నమ్మకం లేదు.

ఆయన సిద్ధాంతాన్ని ప్రార్థపక్షంచే జీతాలు తక్కువగా ఉండటం మూలాన మితవ్యయము అలవడుతుందనీ, జీతాలు అభివృద్ధి లేకపోవటం మూలాన సంతృప్తి ఓపిక మొదలైన సుగుణాలు పట్టుపడతాయని ఆయన విశ్వసిస్తారు. జీతాలు వృద్ధి లేనప్పుడు పిల్లలు వృద్ధిపొందుట జరుగుతుందని ఆయన అనుభవ సంపన్నులు కనిపెట్టారు. ఆదాయంలో క్షయానికి, సంతానంలో వృద్ధికి కార్యకారణసంబంధం ఉందని ఆయన సంతానం లేని వాళ్లకు, అజీర్ణం గలవాళ్లకు, ఆకలిలేనివాళ్లకు కొంచెం జీతం తగ్గించి చూస్తారు.

కథలో వాడించిన ఎలుక ఇదే సిద్ధాంతాన్ని వ్యక్తపరుస్తున్నది. మనిషి మూషికంతో 'నువ్వు, నీజాతి నాకు కలిసి మా ఇండ్లలోచేరి గాదెలకు బస్తాలకు బొరియలు పెట్టి ధాన్యం

అంతా తినేస్తున్నారు' అంటే మూషకరాజము తెలివైనచూపులు చూస్తూ 'మేము కొంచెమో గొప్పో తిన్నా, మీ యిళ్ళలో ప్లేగువ్యాధిని తీసికొని వచ్చి ప్రవేశపెట్టి, మీ కుటుంబాలలో పడి తినేవాళ్ళసంఖ్య తగ్గిస్తున్నాంగా, లేదా? ఉపకారమే చేస్తున్నామన్న కృతజ్ఞత అయినా లేదుమీకు,' అన్నదట.

ఇట్లా ఆయన పరిపాలన జరుపుతూ అప్పుడప్పుడు పాఠశాలను చూడటానికి స్వయంగా వస్తాడు. ఒకరోజున మిటమిట ఎండలో వచ్చాడు. అప్పటికి బడి అయిపోయిందట. ఉపాధ్యాయులమంతా ఒకగదిలో కూర్చుని ఉబుసుపోక బుస్తీ చెప్పుకొంటున్నాము. వారు వచ్చారని తెలిసి వెళ్ళి కలుసుకొని, ఆయన ఎక్కడికి వెళ్ళితే అక్కడకల్లా వెనకాల నడిచాము.

ఆగదీ, ఈగదీ చూచుకుంటూ ఆయన సైన్సు గదిలోకి వెళ్ళాడు. ఆమూలా ఈమూలా తేరి పారచూశాడు. ఒక మూల పగిలిపోయిన గాజుబుడ్లు కనిపించినవి. బుడ్లు అనే ప్రయోగం నేను ఆయనవద్దనే నేర్చుకొన్నాను. ఆంగ్లంలో టెస్టుట్యూబులని ఫ్లాస్కులని అంటారే వాటన్నిటికీ కలిపి బుడ్లు అనేమాట సామాన్యనామముక్రింద ఆయన వాడినాడు.

ఈ బుడ్లు చూచి ఆయన మొదట ముఖం చిట్లించుకొన్నాడు. ఇట్లు ఉదయించిన విసుకల్లా కోపంలోకి పరిణమించగా ఆయన, 'ఏమయ్యా! మంచీచెడ్డా తెలియనక్కరలేదా ఇన్ని బుడ్లు పగలగొట్టించారుకదా ఎవరిసొమ్మని అనుకొ

న్నావు. చిన్నతనంపు చేష్టలా, లేనిపోతే కావాలనే చేసినవా?' అని నాలుగు చీవాట్లూ వేశారు.

సైన్సు మాష్టరు, 'అయ్యా నాకు చాలా విచారం ఉంది. పిల్లలు వాటితో పనిచేసేటప్పుడు ప్రమాదవశంచేత అవి పగులుతాయని' అని వినయంగా విన్నవించారు.

'అవునయ్యా, నీకు అంతమాత్రం తెలియదా! గాజుబుడ్లు పిల్లలచేతికిస్తారా? ఇన్నాళ్ళు చదివి ఇదేనా నీవు నేర్చుకొన్న విషయం అసలు అటువంటి సున్నితమైన వస్తువులను పిల్లలు ముట్టుకునేటంతటి అవసరం ఏం వస్తుంది? ఏదైనా పని వుంటే నీవు వాడిచూపరాదా?' అని ఆయన కోపంగా అనంగానే పాపము సైన్సుమాష్టరుగారికి ఏమంటూనికితోచక 'వాళ్ల చేతికి ఇయ్యక తప్పదండీ' అని యేమో చెప్పబోతుంటే అధికారి మాటకు అడ్డమువచ్చి,

'చాలు, చాల్లేవయ్యా అంత తప్పకపోతే నాకు చెప్పక పోయినావా, నానిదుంపతెగ. పోలేపోయింది. ఇత్తడివో సీనారేకువో ఇనుపవో చేయించి పడేశేవాణ్ణి. ఆ మాత్రం అనకపోతివి నాతో! కుర్రవాళ్ళు మాష్టరుగాడుంటే కష్ట సుఖాలు తెలియవు.' అని ముఖం చిట్లించుకొని హెడ్‌మాష్టరు గదిలోకి పోయినాడు.

తరువాత పెద్దమాష్టరుతో కలుసుకొని ఏదోవిషయమై తీవ్రంగా చర్చించాడు. చివరకు నన్ను రమ్మని కబురు పంపారు. ఏదోకొంపమునిగిందిరా, బాబు, అని మావా

ళ్ళంతా అభిప్రాయపడ్డారు కాని నేనుమాత్రం ఆయన సన్నిధికి నిర్భయంగానే వెళ్ళాను.

పెద్దమాస్టరుగారి గదిలో అధికారి, ఇద్దరు ముగ్గురు స్నేహితులు, ఒకరో ఇద్దరో ఉపాధ్యాయులు కూర్చున్నారు. హెడ్‌మాస్టరుగారు దుఃఖసూచకమైన విచారాన్ని సూచించే ముఖంతో ‘రావోయ్ నీమీదికి ఒక కేసువచ్చింది. ఆవిషయమై రహస్యంగా నిన్ను అడుగుతానని నేను మనవిచేస్తే, వారు ఒప్పుకోనక నిన్ను పదిమందిలోనే అడిగి చీవాట్లు వెయ్యాలని సంకల్పించుకొన్నారు. వారుఅడగటం నివుసరియైన సమాధానం చెప్పుకోలేకపోవటం ఆదిగాగల కర్మకాండ జరుగకుండ ఇప్పుడే వారిని శాంతించమని, ఆపైన తగిన సమాధానం చెప్పుకొంటావనీ క్షమాపణప్రాధాన్యంగా మనవిచేసుకో’ అని పాపము ఆయననాకు శిష్యవాత్సల్యముచేత హితము బోధించినారు.

‘అయ్యా, మీరుచెప్పినహితవు నేను స్వీకరించలేనందుకు క్షమించండి. రానున్నది రాకమానదు. నేను చేసిన నేరమేమో తెలియజేయండి. తప్పుజేసివుంటే మీరిచ్చిన శిక్షను అనుభవిస్తాను’ అన్నాను నేను ధైర్యంతో.

అధికారి నావంక ఉరిమిచూస్తూ ‘మానాగభూషణం మీ క్లాసులోఉన్నాడు తెలుసునా? వాడికి మీరు చెప్పినవిషయం తెలియక మరొకమాటు తెలిసేటట్లు చెప్పమంటే చెప్పనని అన్నారట! అదేనా చేయవలసినది. కుర్రవాళ్ళకు బోధ

పడేలాగు చెప్పనక్కరలేదా ? ఉత్తమ ఉపాధ్యాయునికి ఉండవలసిన లక్షణాలు ఇవేనా' అన్నాడు ఖాండవవనం దహింపనున్న అగ్నిహోత్రుడులాగ చూస్తూ.

నాకు అరికాలునుంట నెత్తికి రాగా "అయ్యా, మీరు చెప్పినమాట నిజమే. నేను చెప్పనన్నమాట సత్యమే! అయితే ఎందుకట్లా అన్నానో కర్తకర్మక్రియలలో చెప్పాలిసివస్తే, మీరు ఇచ్చే ముప్పైరూపాయలకు నాకు ఒకమాటు కంటె ఎక్కువసార్లు చెప్పటానికి గిట్టదు. మీ ఇష్టం." అని ధైర్యంగా ఒక్కగుక్కలో అనేశాను.

అక్కడున్న పెద్దమనుష్యులు నిర్ఘాంతపడి నవ్వారు. పెద్దమాష్టారుగారు నవ్వును అణచివేసుకొని సుఖం చిత్రించుకొన్నారు. అధికారిమటుకు ఆగ్రహంతోటిన ముఖంవేసుకొని క్రిందికి దిగి బండెక్కి సూర్యలంకలో వెళ్ళిపోయినాడు.

ఆ రోజు అట్లా ఆయన వెళ్ళిపోయి కమిటీ మెంబర్లలో కొందరికి నావిషయమై దుర్మార్గుడనో, అవిధేయుడనో, లేకపోతే మంచి మాస్టరు కాననో చెప్ప ఉంటాడు. అధికారుల సిరింగి శత్రుత్వానికి తలలొగ్గవలసిందే గాని నోరెత్తి చెప్పకొంటానికి మాస్టర్లకు అవకాశం లేదుగదా! ఏం చెప్పాడో మరి. కమిటీ మెంబర్లలో ఒకాయన, వైశ్యకుల శిరోమణి ఒకనాడు స్కూలుకు వచ్చి 'ఎవరండీ ఆయన' అని అడిగాడు. పైనజెప్పిన విషయాన్ని పురస్కరంగా తీసికొని హెడ్‌మాస్టరుగారు నేను నాలుగోఫారంలో ఉన్నానని చెప్పి దారిచూపి

‘‘ఏదో పరాభవం అవుతుందేమో’’ అని మనస్సులో అనుకొన్నాడట.

నేను గ్లోబును బల్లమీద పెట్టుకొని జాగ్రఫీ బోధిస్తున్నాను. క్లాసుకి బైట రెండుమూడుసార్లు తొంగిచూసి ఆయన లోపలికి రాగా, పోనీలే అని నేనూ నమస్కారంచేసి మాట్లాడినాను. ఆయన ధుమాధుమలుగా మిటమిటలు ఆయన నాలో ఏదో తప్పు పట్టుకోవాలెనని భగీరథప్రయత్నాలు చేస్తున్నట్లు స్పష్టంగా చెప్పినవి. అటుచూచి ఇటుచూచి ఏమీ తోచక ఏదో అప్రయత్నంగా ఆ గ్లోబుపైన చెయ్యివేసేసరికి అది గిర్రున తిరిగింది. వెంటనే ఆయన నిప్పులు గ్రక్కుతూ, ‘ఆహా! అయింది, దీపమేకులు ఊడగొట్టి ఇది పాడుచేశావే’ అన్నారు. గ్లోబు గుండ్రంగా తిరగటం మూలాన అది పాడు అయిపోయింది, మేకు లూడిపోయి అనుకొన్నారు పాపం మహానుభావుడు. నేను కాస్త హాస్యరసపిపాసాబాధితుడ్ని కావట్టి, విచారం అభినయించి, ‘అయ్యా, మీరు క్షమించాలి. ఏదో పొరపాటు జరిగింది. హెడ్మాస్టరుగారు మొన్న సెక్రటరీగారు వచ్చి పోయిన దగ్గరనుంచీ అసలే కోపంగా ఉన్నారు. మీరు ఈ విషయం ఆయనతో చెబితే నాకు తీరని కష్టం వస్తుంది’ అని చేతులు నలుపుకొంటూ దీనంగా అన్నాను.

ఆ కమిటీ మెంబరుగారు నన్ను నాభద్దామన్న ఆగ్రహంతో ఉన్నారు కాని ఏం గత్యంతరం కనపడక ఆ గ్లోబును పట్టుకొని సరాసరిని పెద్దమాస్టరు గదిలోకి చిందులు త్రొక్కుకుంటూ

పోవటం చూశాను. ఆయన మళ్ళీ దగ్గిపోవటం నేను చూడ లేదు. కాని హెడ్ మాష్టరుగారు సాయంత్రం నన్ను కలుసుకొని పిలగబడి నవ్వుతూ 'ఏమోయి, నీవు అల్లరివాడివోయి!'' అని చెవిలోన గిల్లాడు. 'మరి లూడతయండి! ఊరుకోండి మాష్టారు!' అని నేను అన్నాను ఆయన మళ్ళీ నవ్వాడు.

నా అధికారిపర్గమల్లో పాఠస్థాలు గడియారాన్ని కూడా చేర్చకపోతే, ఆ గడగారి నిరంకుశ ప్రభుత్వానికి నేను ఆహుతి అయిపోతానని భయపడ్డి చేస్తున్నాను. ఏదో విధంగా ఆ అధికారులు పెట్టే సంకటాలనుండి బైట పడవచ్చుగాని, అచేతనమైనకూడా చేతనమైన జీవరాసులలో అగ్రస్థానంపొందిన మానవులలో గౌరవపాత్రులమైన ఉపాధ్యాయులమైన మాకు కాలనిర్ణయం చేయటంలో సహాయకుడవువలె పెద్ద ఉపదేష్టలాగ పనిచేస్తూ ముఖాలలో ప్రత్యక్షమవుతుంది రోజూను మా పాలిట గడియారం. వ్యాకరణ రాసులను గురించి గ్రహచలనసి గట్టి అనుక్షణంకూడా మానవజాతిక భావాలలో విపరీతమైనట్టి స్వచ్ఛసంచారాలు కలిగించి సాదుగుపాటి ముక్కులతోను, కుదించుకుపోయిన దృష్టితోను, మటమట లాడే ముఖాలతోను, చిన్నచిన్న కాగితపుముక్కలమీద వివరిష్టమైన ప్రశ్నలతోను మాకు దినం దినం బాలారిష్ట అంపమృత్యుదోషములు కలిగించే ఒకదాన్ని ఒంటి తరుముకు పోయే రెండుముళ్ళతో నిర్మింపబడిన ఓయంత్రరాజము! 'ఏవం సతత యుక్తాయే భక్తాస్త్వాం పర్యుపాసతే.'

నాశనము లేనట్టియు అక్షయమైనట్టియు ఆ యంత్రమును ఉపాసన చేయగా చూస్తె దానికి కరుణ లేదు. మా గడియారాలను తెలుసుకొన్న ఊళ్ళోఉన్న ఇతర గడియారాలను తిరస్కార భావంతో తృణీకరించి స్వేచ్ఛాగతిని ప్రవహిస్తూ ఉండటమే కాకుండా ఉత్తమభక్తుడనో నెత్తిమీదతన్నే ప్రహారనో మా హెడ్ మాష్టరుగారి ఇష్టాన్ని అనుసరించి ఆయన ఆలస్యంగా వచ్చినరోజున వెనక్కి రెండు అడుగులు వేసి, పెందరలకడే వచ్చినరోజున రెండు అడుగులు ముందు కేసి అనుకూలపతియైన భార్యలాగా ఆ మన ఇచ్ఛానువర్తియై యుంటుంది.

సెక్రటరీ కమిటీ మెంబర్లు ప్యూనులుగడియారము కాక మా స్కూలు ప్యూన్ కూడా మా అధికారవర్గములో చేరినవాడే! అతని సల్లగిస్తం ఈ ఊళ్ళోంలో తెల్లగిస్తది. కాబట్టి అతనికి స్థానబలిమి ఏర్పడి స్థాయిత్వం కుదిరిందమే కాక ఉపాధ్యాయుల పైన నేరాలు చెప్పటానికికూడా ధైర్యం సంపాదించాడు. అతనే కాక పెద్దమాష్టరుగారి బావమరది, కమిటీమెంబర్ల అన్నయ్యల బావమరదుల కొడుకులు మాకు అధికారులే. ఇంతములో ఎవరు తల్చుకొన్నా చాలు మాకొంప మునిగిపోతుంది.

ఇట్లా ఈపాఠశాల అనే సంస్థకు చెందిన ప్రతిమనిషి నిరంకుశపరిపాలనకు సాధన మవుతున్నాడు. నిరంకుశ పరిపాలన పూర్వపు పద్ధతి కాబట్టి మాపరిపాలన పద్ధతి సనాతనధర్మావలంబనము చెప్పటమే నా యభిప్రాయంకాదు. మరొకటి కాదు. వారేకాదు. ఉపాధ్యాయులుకూడా మాష్టర్లంటే

ఇష్టంలేక సనాతనధర్మావలంబకులే. వారు ఉండేది పాతపూరి కొంపలు చెప్పేవి తాతలనాటి పాతకథలు. ధరించేవి పాతవస్త్రాలు

పాతకాలంలో వున్న ప్రతివస్తువూ కూడా ఈవిధంగా పాత విషయాలంగా అభిమానం కనపరుస్తూ ఉన్నటువంటి సమయం లో ఒక్క గోడలుమాత్రం దానికి భిన్నంగా ప్రవర్తిస్తవి. ఇక్కడమటుకు ప్రాతవిషయాలకు చోటు ఏమాత్రంలేదు. ఏరోజు కారోజు క్రొత్తవిషయాలు గోడలమీద కెక్కుతవి. మాష్టర్లకు పెట్టేపేర్లు, తిట్లు, కొందరివిషయమై వారికి కలిగిన అభిప్రాయాలు, ఇత్యాది సమస్తవిషయాలు ఏరోజు కారోజు గోడలమీద అచ్చుపడుతుంటవి.

## 7

### ఇరుగూ — పొరుగూ

ఉపాధ్యాయవృత్తి అన్నివృత్తులలోను ఉత్తమమైనది. దానాల అన్నిటిలోను అత్యుత్కృష్టమైన విద్యాదానం చేస్తూ ఒకరి కొంప తీయటానికి కాని దొంగసాక్ష్యాలు సృష్టించి తెలివి అనే పదార్థంతో గారడీలుచేసి ఒకరికి అపకారం చేయటానికి గాని అవకాశం లేశమైన లేనిదీవృత్తి. అంతేకాకుండా అన్ని వృత్తులు ఉపాధ్యాయత్వానికి సాగిలపడి సాష్టాంగ నమస్కారం చేయాలిసిందే. ఎందుచేతనంటారా! ఉపాధ్యాయత్వంలేనిది

వృత్తికి పట్టుకలేదు. మిషన్ కట్టులో కూర్చుండి సూచనలను అందించే కుర్రవాడికి గడ్డం సాహెబు గులాంరావీఖాన్ గురువు. చిత్ర నిపుణుడు పసుమనూరి శిల్పశాలకు స్వతంత్ర విద్యా ఉపాధ్యాయుడు. ఆసుపత్రిలో మందు తాగించి రంగురంగు సీసాలలో పోసే ఆ నర్సుకు డాక్టరు ఇచ్చిన చీటీ గురువు. కాబట్టి సూక్ష్మంగా చూస్తే ప్రతివానికి ఒక గురుస్థానం కలదు. ఈ ఆదర్శ ప్రాయమైన, అనుకరణ సౌలభ్యమైన, వ్యాజము దొరుకుతుంది. మానవజాతికి ధర్మసూత్రాలు బోధించిన శాస్త్రకారులు గురువులు. వేదములు పూజనీయములైతే అయితే వేదకర్తలు జగత్ గురువులు.

ఇట్లు వృత్తులకెల్ల మూలాధారమై ఇందుగూర్చి సందేహము లేదను సందేహము నలదు అని చెప్పదగిన ఉపాధ్యాయవృత్తికి లోకం నేడు లోకట్టి బడిపంతులలో ఇమిడ్చి వేయుట మూలాన నా వృత్తికి వైశాల్యం కల్పించటానికి ప్రయత్నాలు చేసి సంకుచితమై, సూక్ష్మమై, స్థిరమైన అర్థానికి కట్టుబడ్డ ఉపాధ్యాయునికి లోకంలో ఎట్టి విపరీతమైన అపవాదాలు, అగౌరవాలు, భక్తి పురస్కారాభిమానాలు కలుగుతున్నవో, వాటిని గురించి నాకు తోచిన అర్థాలు నాకు కలిగిన ఆనందంతో సహా చూపి నా యందు సానుభూతినే మూర్తిభవించు జేసుకొన్న మీవంటి సహృదయులకు తెలియ చేసుకొనేత్రపత్తికోసం మీ అధికారాన్ని వేడుకొంటున్నాను.

అయితే చదువరులైన విమర్శక శిఖామణులారా! నిశితమైన

మీ బుద్ధిని మొద్దుపోగొట్టుకోండి, అర్థాంతరాలు కల్పించేమీ ధీ విశేషాలకి మత్తుమందు వేసుకోండి, ఉత్తేజితమైన భావాలని వెతుక్కొనే సృజనాత్మకి నా ప్రశంసను మంచుపూసినట్టుగా ఎంచుకోండి; మూగవాగు కలిగిన ఆనందాన్ని అనుభవిస్తూ, నా మాటలలో మాటై నా ఆత్మలో ఆత్మై నా అనుభవంలో అనుభవమై ఉండాలని మనవి.

ప్రతిమానవునికీ ప్రపంచంలో ఇతరవ్యక్తులతో సంబంధం ఉండక తప్పదు. ఉపాధ్యాయుడూ మానవుడే కాబట్టి అతనికి మానవజాతికి జెందిన స్త్రీయు ఇరుగు పొరుగు, మిత్రులయు ఇతరవ్యక్తులతో సంబంధం కలిగినప్పుడు ఎట్టి విపరీతానుభవాలు కలిగినవో ముందు చెప్పదలచుకొన్నాను.

మా పొరుగున వున్న ఒక పెద్దమనిషి యింటికి నేను ఒక రోజున వెళ్ళాలిసి వచ్చింది. ఆ ఇంటివసారలో చాలామంది స్త్రీలు కూర్చుని లంకాయాగమో కుచేలకథో మరి ఏదు కొంటున్నారు. వాళ్ళను చూచి లోపలికి పోవటానికి సందేహించి దూరంగానే నుంచుని ఉండగా నా స్థితి వాళ్ళు గ్రహించి దిగ్గున లేచి పోయినారు. అట్లా వాళ్ళు లేవటం నాగౌరవానికి ప్రమాణమని నేను లోలోన ఉప్పొంగి, అప్రయత్నంగా పొంగిన ఛాతీని ముందుకు తోసుకుంటూ రెండడుగులు వేసి "అమ్మా సుబ్బారావుగారు ఉన్నారా?" అని అడిగాను. ఆమె, "లేరండీ" అని వినమ్రురాలై అధోముఖియై చెప్పింది. ఆమె యీ కుర్రవాడికి, అంటే యీ ఉపాధ్యాయునికి

చూపిన భక్తిగౌరవాలకు సంతోషించి ఇట్టిగౌరవాన్ని ఆకర్షించగల వృత్తికి ధన్యస్తోత్రము చేస్తూ, తిరిగి గుమ్మం దాటకముందే 'ఓస్, ఎవరో అనుకొన్నానే, నేను తహశీల్‌దారో పోలీసుఆయనో అనుకొన్నాను ఎవరో తెలుసునా? మన చంటివాడి మేస్టరు' అని అనటం నాకు వినిపించింది. "మేస్టరు అంటే అన్నది. చంటివాడి మేస్టరేమిటి!" అని నొక్కి నొక్కి అను కొంటూ నాకామాటలు వినిపించినట్లు అభినయాలు చేస్తూ చేతికర్ర నలయూకారంగా త్రిప్పుకొంటూ. ఇన్ని పరీక్షలు ప్యాసై ఇంతచదువుకొనూ చదివినా పోలీసువాడికున్న గౌరవం ఉపాధ్యాయుడికి లేకపోయెనా అన్న విచారంవల్ల కుంగిపోయిన వక్షస్థలానికి ప్రత్యాశ్వాసానందభిక్ష పెడుతూ అడుగులో అడుగు వేసుకొంటూ వెళ్ళిపోయినాను.

ఆడవాళ్లు సరే. ఆడదానిమాటకు విలువేమిటి అందాము. మొగవాళ్ళు పెద్దమనుష్యులు, మంచిచెడ్డలు తెలిసి పదిమందిలో తిరగనేర్చినవారుగదా! ఒక పల్లెటూరు పెద్దమనిషి మా యింటిప్రక్కనే ఉండేఆయన ఒకరోజున వచ్చి నన్ను కలిసికొని "అయ్యా. మాఅబ్బాయి ఎట్లా చదువుతున్నాడండి" అని అడిగాడు. తల్లిదండ్రులు అట్లా అడిగినప్పుడు తగిన సమాధానం చెప్పటం ఉపాధ్యాయునివిధి కాబట్టి వారిని కూర్చోమని గౌరవించి, మార్కుల రిజిస్టరు తెప్పించి చూడగా, నాకు ఆకుర్రవాడికి వచ్చిన మార్కులు చూచేసరికి పరమానందం కలిగి, నాక్లాసు కుర్రవాడు నాశిక్షలో నున్నవాడు ఇంత

తెలివి తేటలతో ఉన్నాడను సంతోషంతోనూ, దానివలన నాకు ప్రతిఫలరూపముగా తండ్రినుంచి రాగల గౌరవ కృతజ్ఞత లున్నా ఊహించుకొంటూ అప్రయత్నంగా "గుడ్" అని అన్నాను. ఆయన తెల్లపోయి ఎందులోనంటి అన్నాడు. "అన్నిట్లోను" అన్నా, నేను ఆయనవంక నిదానంగా చూస్తూ. ఆయన ముఖరేఖలలో మార్పు లేకపోవడంచేత కృతఘ్నుడని నిశ్చయించుకొని అక్కడ ఉండటానికి ఇష్టంలేక వెళ్ళిపోతుంటే ఆయన పెదవులు విప్పి ఒకమంచిమాట మాట్లాడకపోవటం సరికదా, మేకులాగ నుంచున్నాడు. నేను గుమ్మం దాటినతరువాత పక్కవాళ్ళతో, ఆయన "పైగా ఎందుకట్లా నావంక చూస్తాడు ఆయన, తనేదో మహా ఘనకార్యంచేసి నట్లు! అన్నిట్లో గుడ్డలయితే ఈయన చేసిన ఉపకారం ఏమిటి, నెలనెలకూ అయిదు రూపాయలూ తినటం తప్పితే?" అన్నాడట.

అతనికంటె ఘనుడు మల్లయ్యశ్రేష్ఠి మావీధిలోని యింకో పెద్దమనిషి. అయిదోక్లాసులో ఫెయిలు అయినాడు ఆతనికుమారుడని ఆయనకు కోపంవచ్చింది. డిక్టేషనులో తక్కువ మార్కులు రావటం కారణంగా అతనిని అయిదోక్లాసులో అట్టిపెట్టాము. ఆరోజు సాయంత్రం కుర్రాడితండ్రి రౌద్ర మూర్తియై వచ్చి, "ఏమయ్యా, మాఅబ్బాయిని తప్పించావట. ఎంచేత?" అన్నాడు కారాలు మిరియాలు నూరుతూ. ఆయన వైశ్యుడు స్కూలు కమిటీలో ఒకడు. అందుచేత

ఆయనకు విషయం నచ్చచెప్పాలిసిన అవసరాన్ని అవలంబ నంగా చేసికొని ' అయ్యా మీరు వర్తకులుగదా ! మీ అబ్బాయి రేపు బేరాలు చేస్తుంటే సరిగ్గా పద్దులు వ్రాయ వద్దా! అవే ఇక్కడ చెప్పుతున్నాము. మాట తప్పు లేకుండా వ్రాయగల అభ్యాసం మీవాడికి రాలేదు. అందు చేత తప్పించాము ' అన్నాము. "ఏమాట తప్పువ్రాశాడండి" అని ఆయన అడిగాడు. చింతపండు అనేమాట 'శింతపండు' అనవ్రాశాడండి అని చెప్పి ఆయన సానుభూతిని ఆమో దాన్ని కోరి ఒక చిరునవ్వు నవ్వాను. ఆపెదవులపై చిరు నవ్వు ప్రతిఫలించకపోగా, విసుగుతో నొసలు ముడతలుపడ్డ ముఖంతో ఆయన "ఓస్ ఇదేంటయ్యా, నేనేమిటో అను కొన్నాను ! చింతపండు అంటే ఏమి? శింతపండు అంటే నేమి? దాని పులుపు విరిగిందా ? ధరతగ్గిందా ? చాలుచాలు. చింత పండు అని వ్రాయాల, శింతపండు అని వ్రాయరాదు అని ఎట్టిపట్టింపులు పెట్టుకోక, పైక్లాసులో వేసి, డోకరాలు కట్ట డంనేర్పి కాస్త లెక్కడొక్క కట్టిచేయండి " అని హితబోధ చేస్తుంటే నాఉద్యోగం నిలుపుకొనేందుకు నేను తలయూచి, 'చిత్తం' అనాలిసొచ్చింది.

పాఠశాల పరిపాలక వర్గంలో అట్టిఅజ్ఞానులు ఉంటారన్న సందేహము ఉదాసీనత మీకు కలుగుతుందేమో! తాలూకా పాలకసంఘానికి ఒకమాటు ఆరోగ్యవిషయమై అధికారి వ్రాసినరిపోర్టులో కలరావల్ల చావులు నూటికి 12-7 అని

ఉంది. 'పన్నెండుచుక్కాఏడు' అంటే ఏమిటో ఒకళ్ళకూ అర్థంకాలేదు. పొరపాటున పద్దెనుగొందాగూ అంటే నూటికి 127 గురు చచ్చారని అర్థం వస్తుంది. 'మరపుపట్టిన గాలింపు ముసతలంకు పాడువడినట్టి' వాని లెక్కల పరిచయమును తెలివి ప్తకెత్తారు. అప్రయత్నంలో బుర్రలు గోకటంమూలాన పుస్తకపడితే పద్యమో కాని అర్థంమాత్రం స్ఫురించలేదు. చివరకు ప్రక్కనే ఏదో పనిచేసుకొంటూ ఇదంతా, వింటూనే పనిపిల్లు నటిస్తూ "చిన్నడికే ఏంజెప్పరా బాబూ" అని ఆలోచిస్తున్న ప్రెసిడెంటుపెద్దకు ఈకఠినసమస్యకు సమాధానం కోసం వెళ్ళారు. ఆయన ఒకమాటు చూచి నిరసంగా నవ్వి, "యీచుక్కేమిటనా మీగొడవ ? ఏమిలేదు. కలరావల్ల నూటికి 12 గురు చచ్చారు. ఏడుగురు చావటానికి సిద్ధంగా ఉన్నారు." అనిచెప్పి "ఆమాత్రం దానిఅర్థం తెలుసుకో లేనివాళ్ళు తాలూకాబోర్డు మెంబర్లు ఎట్లా అయినారయ్యా" అని నాలుగు చీవాట్లువేశాడు. పాపం వాళ్ళు నాలిక కొరుక్కొని, "అసలు ఆయనను ఎందుకు అడిగాము ? ఏబడి పంతులునైనా అడగవలసింది. లేకపోతే మనమే పరిశోధన చేయాలిసింది" అని నొచ్చుకొన్నారు.

ఈపరిశోధకులలో, కుర్రవాడు ఇంటికి ఏడుస్తూవస్తే, "ఎందుకురా నాయనా ఏడుస్తావు" అని అడిగితే "మాస్టరుగారు చైనా యెక్కడుందని అడిగారు, నేనుచెప్పలేకపోయినాను. అందుకని కొట్టారు" అని కుమారుడు చెప్పిన

జవాబువిని జాలిపడి, 'నాయినా! ఇక్కడనుంచి ఏది ఎక్కడ పెట్టిందీ జ్ఞాపకం ఉంచుకో యేం' అని కన్నకడుపుగల సహజమైన ప్రేమతో ప్రబోధము కావించిన తండ్రినికూడ మెంబరుగా చేర్చుకోండి అనినా ప్రార్థన.

అయితే పల్లెటూరి పెద్దమనిషి, పోరుగంటి మల్లయ్య బోర్డుమెంబర్లు అయిదు బళ్ళూ రాని అధికారులు. వారి మాటలెందుకు ? ఆంగ్లవిజ్ఞానసంపన్నులై న్యాయ వాదులూ తత్సంబంధమైన వృత్తిలో ఉండేవారు చదువులలో సమానమై ఉపాధ్యాయుడ్ని గౌరవిస్తున్నారా ? అంటే అదీసున్నే !

బడి వదలడంతోనే, అసలు నేను సరాసరి ఇంటికెళ్ళి పిల్లవాడ్ని ఎత్తుకొని కాలంపుచ్చుకొంటానుగాని ఒకక్లబ్బుకు క్లబ్బుకు వెళ్ళేవాడ్ని కాదు. ఒకరోజున కర్మంజాలక వెళ్ళాను. నాతో చదువుకొన్నవాళ్ళు, ఇంకా ఇతరస్నేహితులు అక్కడ వున్నారు. నన్ను చూచి ముసిముసినవ్వులు నవ్వుకొన్నారు. ఎప్పుడూ రానివాణ్ణి వచ్చానని నవ్వుకొంటున్నారని నాలో నేను సమాధానం చెప్పుకొని ఊరుకున్నాను. అందులో ఒకాయన "ఉపాధ్యాయుడంటే ఎట్టిలక్షణాలు కలవాడు" అని నిర్వచనం అడిగాడు. నాకు మాట్లాడటానికి అదను దొరికింది. నాకున్న శాస్త్రజ్ఞానాన్ని చూపడానికి దొరికిన అవకాశాన్ని పోగొట్టుకోకూడదని అనుకొని, L. T. క్లాసులో చదువుకొన్నదంతా త్రవ్విపోసుకొని "ఉపాధ్యాయుడు జ్ఞాన సంపన్నుడుగాను, దయాసముద్రుడుగను, శాంతుడుగను,

దాంతుడుగను, జితేంద్రియుడుగను ఉండా" లని ఏమేమో రత్నాలలాంటిముక్కలు అని, నేనూ అటువంటివాణ్ణే అని వాళ్లు అనుకోకతప్పదుగదా, వాళ్ళవృత్తికి అన్యాయం అసత్యం ఆయువుపట్లు. మంచిముత్యాలు రత్నాలలాంటి సుగుణాలే ఉపాధ్యాయుని ఆయువుపట్లు, అని ఆనందపరవశుడ్నై అయి సమిాలితనేత్రాలతో వాళ్ళవంక చూస్తూంటే, అందులో ఒకాయన వికారంగానవ్వుతూ, నావళ్లు మండుకొస్తుంది "మాస్టారూ, అది కాదండీ. స్వాభిప్రాయము (a will of his own) ఎవరికైతే ఉండదో అతడే ఉపాధ్యాయుడు. where as cattle are not teachers పశువులు ఉపాధ్యాయులు కానేరవు ఎందుకనగా అవి ఒకప్పుడు కాకపోతే మరోప్పుడైనా, స్వంతఇచ్ఛను, స్వాభిప్రాయాన్ని కనపరుస్తవి" అనిచెప్పి పైగా నావంక, నిజమా అబద్ధమా అని వెయ్యికంఠాలతో అడిగేచూపులు చూస్తూ, ఆచూపులకు తోడుకోసం కాబోలు నవ్వుపొంతన్లను వదిలాడు. వాళ్ళు తెరలుతెరలుగా నవ్వారు. నాముఖం చూడను ఊం నవ్వాను. ఒక్కొక్క నవ్వుతో నాముఖంలో ఉండే ఒక్కొక్క జీవకళను తినేసింది.

ఇట్టి అపూర్వపరాభవాలు పొందుతూకూడా తలయెత్తుకొని తిరుగుతూఉన్న ఉపాధ్యాయుని సహనము మొదలుగాగల సుగుణాలను గౌరవించే మంచిరోజులు రాకపోతయ్యా అని నిరీక్షిస్తున్నాను.

# 8

## ఇంటా—బయటా

ఉపాధ్యాయుడికి ప్రపంచంలో ఉండే వ్యక్తులతోటి సంబంధాన్ని గురించి వ్రాయదలచుకొన్నాను. కాబట్టి ఇతరుగుపారుగునా కలిగే మర్యాదలలో ఆటానికి విలువలేదు. ఇంటా, బయటా కూడా ఉపాధ్యాయునికి ఎట్టి అపూర్వమైన మర్యాద కలుగుతున్నదో చూపదలచుకొన్నాను.

అయితే ఒక సంగతి. నాకీ అపూర్వ అనుభవాలను పరాభవాలను కల్పించిన వ్యక్తులలో మీరూ ఒకరేమో నన్నుజూచి నవ్వాలని సంకల్పించుకొన్నారా? నేను ఈవ్యాసంలో ప్రతి అక్షరంలోను ప్రాణప్రతిష్ఠచేసి ఊదిఉంచిన మంత్రప్రాబల్యాన చే అట్టి వక్రభావం, మీమనస్సులోనుంచి మీదృష్టిలోనికి మళ్ళేటప్పటికల్లా ప్రతిఅక్షరం తనరూపంలోని వంపులనుకుదించుకొని పూర్ణానుస్వారరూపాన్ని పొందుతుంది. మీకు అప్పుడు కనుపించేది ఒక్కబిందురూపమే. కాబట్టి అనవసరంగా అవమానాన్ని ఆహ్వానం చేసుకోకండి – అని నామనవి.

ఇంటాబయటా అనటంలో నాఉద్దేశం ఉపాధ్యాయుడికి ఇంట్లోనూబయటాఅంటే ఇల్లుదాటినతర్వాత ఎక్కడనైనా నాసరే నాల్గులులోగాని తదితరచోట్లగాని కలిగే మర్యాదనుగురించి వ్రాయుటమే.

మొదటి రెండుమూడు విషయాలు మాకుర్రవాళ్ళను గురించి చెప్పుతాను. కళ్ళుమూసుకొని పాలుత్రాగుతూ, తన్నెవరు చూడలేదని అనుకొనె మార్జాలమానసికతత్వంతో తూకంలో సరిపోయే ధీశక్తిభారంగల మాకుర్రవాళ్ళకు పాఠశాల తెరచినరోజునే సరిగ్గా అందరికి ఆరోజునే, ఒకడికి అవసరమైన పని ఒకడికి కడుపునొప్పి ఒకడికి గ్రహాణిబాధ వస్తూఉంటవి. అంతేకాక మాయింటిలమ్మ చచ్చినదనియొకడు మాయింట్లో చిమ్మిరితొక్కుతారని ఒకడు, మాఅక్కయ్యపెండ్లివలన బాధపడుతుందని ఒకడూ వ్రాస్తూఉంటారు. మేము వాటిని అందుకొని మామూలుగా మంజూరుచేస్తూఉంటాము. అట్లా సెలవుచీట్లు పంపిన విద్యార్థులూ అట్లావ్రాసిన తల్లిదండ్రులూ లేకపోతే ఏబాపాయిగానో దస్కతుపెట్టిన ధర్మబుద్ధులైన పెద్దమనుష్యులు ఈమా అనుభవాన్ని చదివి తమప్రజ్ఞకు ఆనందపడి తమ తెలివితేటలకు తామేగా ధన్యాభివాదములు సలుపుకునేచదువరులూ మమ్ములనుగురించి తక్కువగా యోజించటం ఎంతో పొరపాటు అన్నవిషయం గ్రహించటం తమ ఆనందావేశాన్ని మరచిపోకండి.

మొదటి చిత్రానుభవం నేను పిల్లవాళ్లకు ఆర్యులను గురించి చెప్పినఒకపాఠంతో సంబంధించినది. ఆర్యుల ఆహారము ఆచారభోజనాది విషయములనుగురించి వారి రాజకీయ సాంఘిక మతైకసంస్థలనుగురించి బోధించి మర్నాడు ఆపాఠం మీద ప్రశ్నలువేస్తూ ఆర్యుల ఆహారమేమి? అనేప్రశ్న

క్లాసుమీదికి విసిరి నేను ఇంతవరకు విష్ణుకుండి ప్రభువులను
మధ్యపరగణాలలోని వాకటులతో ముడిపెట్టుతున్నానుగదా?
అట్లయితే "అగ్నిష్టోమాప్తోర్యామోక్థ షోడశ్యాతి రాత్ర వాజ
పేయ బృహస్పతి సవనాద్యనేక చతురశ్వమేధ యాజనః"
అని శాసనము తెలుపుతూవున్న మొదటి ప్రవరసేనునికి దక్షి
ణాదికి సంబంధించిన శ్రీశైలమందున్న శ్రీపర్వతస్వామి ఇష్ట
దైవ మెట్లయినాడు. వాకటులంది అసలు దక్షిణాపథముండి
ఉత్తరమునకు పోయినారా? లేక ఒకశాఖ ఉత్తరములోను
మరియొక శాఖ దక్షిణములోను పాలించినారా? కేవలము
ఔత్తరాహులే అయితే వారి శాసనములు ఏలూరు దేవు
లూరు అమరపురంలో ఎట్లాదొరుకుతావి? అమరపురం ఎక్క
డుంది? గుంటూరుజిల్లాలోని అమరావతినే అమరపురంగా
చేయటానికి సాధనం ఏమైనా ఉందా? అని తీవ్రమైన ఆలోచ
నలో నుండగా ఒకకుర్రవాడు ఆర్యుల ఆహారము పాలు పిండి
దుంపలు అని చెప్పుతూవుంటే నేను గోళ్లుకొరుక్కుంటూ నాఆ
లోచనలో మునిగి వాడిమాటలు వినిపించుకోకుండా "ఇంకా,
ఇంకా" అన్నాను. ఆకుర్రవాడు మల్లాకాయలు పండ్లు,
మాంసము సోమరసము అని చెప్పినా నేను "ఇంకా ఇంకా"
అనటంచూచి "గోళ్లు" అన్నాడు. ఆమాటవిని నేను
ఊహాకన్యల ఆలింగనంలోనుంచి ఉలిక్కిపడి చూచేసరికి క్లాసు
అంతా నవ్వుతున్నారు. నాచేతిగోళ్లు ఇంకా దంతసందులలోనే
ఉన్నవి. ఆకుర్రవాడికళ్లలోమాత్రం కార్తీకజ్యోత్స్నలు

వెలుగుతున్నవి. ఏమిచేసేది ? నవ్వి ఊరుకొన్నాను.

పూర్వమొక ఉపాధ్యాయుడు భూతదయమీద పాఠం చెప్పి సమస్తజీవులయందును భగవంతుని అంశఉందనీ సృష్టి అంతా శ్రీభగవానుని లీలయని ఏజీవియందుగాని కాఠిన్యము పూనక సోదరభావమును చూడాలనే విషయాన్ని నీతిపురస్సరంగా బోధించి బోధనాపద్ధతులను అనుసరించి ప్రశ్నలరూపంగా వాళ్ళభావనాశక్తికి ఉద్రేకం కలిగించాలని,

"ఒరే అబ్బాయి ! ఒక చాకలివాడు ఒక గాడిదను చావగొట్టుతుంటే నేనువెళ్ళి ఆగాడిదను రక్షించాను అప్పటి నాప్రవర్తన ఎట్టిరీతిని అనుసరించిందని నీవు విమర్శిస్తావు" అని అన్నాను. జీవకారుణ్యము చూపులలో బుద్ధదేవునిలాగ ప్రవహింపచేస్తూ అప్పుడు అక్లాసులోఉన్న (ఒకపోడుగాటి కుర్రవాడు అయియుంటాడు) అబ్బాయి ఒకడు చప్పునలేచి స్థైర్యంగాను స్పష్టమైన గొంతుకతోను "సోదరభావంతో ప్రవర్తించారండి" అని తడుముకోకుండా అనేశాడట.

ఇట్టి విచిత్రానుభవాలు మీకేవస్తవి అనుకుంటే ఒక లోపంగా భావిస్తారేమో! చాలాలకుకూడావున్నవి. ఇట్టివిచిత్రాను భవాలు అచ్చుపుస్తకాలలోకూడా పడ్డవి. ఒకదొర ఉపాధ్యాయుడు భూమి గుండ్రంగాయున్నదని ఎంతబోధపరచినా బాలురకు జ్ఞాపకం ఉండకపోవటంచేత పరీక్షాధికారివచ్చి భూమి ఏఆకారంలో ఉన్నదనిఅడిగితే వాళ్లుతప్పక తెల్లముఖాలు వేస్తారని

భయపడి వాళ్ళ జ్ఞాపకశక్తికి అపారంగా వుండటానికి "ఒరే అబ్బాయి భూమిఇదిగో ఈపాఠము మొత్తంగా గుండ్రంగా వుంది. రేపు పరీక్షకులుగానొచ్చి మిమ్ముల్లను ప్రశ్న అడిగితే నాపాఠముకాయ జ్ఞాపకం తెచ్చుకొని గుండ్రంగావుందని చెప్పండి" అని నచ్చచెప్పినాడు. ఆయన సమకొన్నట్లే ఇన్స్పెక్టరువచ్చి భూమి ఎట్లావుందని అడగనే అడిగినాడు.

పిల్లలంతా ఏకగ్రీవంగా "ఆదివారంనాడు నలుచదరంగాను మిగిలినరోజులలో గుండ్రంగానువుంటుం" దని అన్నారు. పరీక్షకులూ టీచరూ తెల్లపోయినారు. ఆఆదివారం రోజున నలుచదరమైన పాఠంకాయనూ ఇతరరోజులలో గుండ్రనికాయనూ ఉపయోగించే అలవాటు ఆఉపాధ్యాయునికి వుంది, అందుచే ఆకుర్రవాళ్లు అల్లాఅన్నారు.

కుర్రవాళ్ళకూ, మాకూ, పాఠశాలలో ఇట్టిసంబంధమున్నా బైట, వాళ్లుచూపించే ప్రేమ నిశ్చయమైనది నేను తెల్సుకున్నప్పుడు మాత్రం నాహృదయం ఆనందముతో పొంగిపోతుంది. ఏకుర్రవానిని పిలిచి పనిచెప్పినా నామాట శాసనంగా గ్రహించి సంతోషంతో గంతులువేసుకొంటూ పనిచేస్తాడు. బ్రిటిషు సామ్రాజ్యాన్ని ఏలే చక్రవర్తికైనా అట్టి నౌకరులు ఉండరు.

ఒకనాటు నేనుఏదో తొందరపనిమీద గబా గబా నడుస్తూ వెళ్లుతుండగా వెనుకనుంచి ఒకకుర్రాడు ఎక్కడినుంచో 'సార్ సార్' అనుకుంటూ పరుగెత్తుకొని రావడంచూచి పాపము ఎందుకో అని ఆగాను. వాడురొప్పుకొంటూ నాయొ

దుట నిలబడి విస్మయానందాలతో తలమునకలైన నాతో వాడు "ఏమీలేదండీ నమస్కారమండీ సార్" అని అన్నాడు. పిచ్చివాడు నమస్కారం పెట్టడానికి ఇంతదూరం పరుగెత్తుకుంటూ వచ్చాడు. భక్తి అంటే ఇదే భక్తి అని సంతోషించాను.

వాళ్ళభక్తే కాకుండా వాళ్ళభయంకూడా అటువంటిదే. ఒకమాటు నేను చీకటిపడ్డ తరువాత ఒకవీధి వెంట వస్తున్నాను. ఒక కాలుపోయిన చిన్నవాడు సిగరెట్టును కాల్చుకొని పొగపీల్చి విలాసంగా ఒదులుతుంటూ రావటం నా కళ్ళపడ్డది. నన్ను చూడడంతోనే వాడు దాన్ని మాయంచేశాడు. అయితే నేను వాడిని వదలలేదు. "ఏమోయి! ఇంత చిన్నవాడవే! అప్పుడే నీకు సిగరెట్లా? సిగరెట్టు త్రాగరాదని నీకు పాఠం చెప్పలేదటోయి! 'సిగరెట్లను బీడీలను త్రాగరాదు' అనే పద్యం చిన్నప్పుడు నీవు నేర్చుకున్నావు కాదా! మళ్ళీ ఇదేమి పని?" అని గట్టిగా చీవాట్లు పెట్టాను. సిగరెట్లు త్రాగు అలవాటు నాకిప్పటికి అలవడని కారణంచేత ఆత్మధైర్యంగా అట్లా అనగలిగినాను.

నేనెంత చెప్పినా వాడు "నేను తాగటంలేదండీ, నేను తాగడంలేదండీ" అని అంటాడేగాని సిగరెట్టు పారెయ్యడే. చేతులో సిగరెట్టు కనబడుతున్నా ఇట్లా అంటాడు వీడు! ఇదేమి పెంకితనమూ? అని విసుక్కొని ఎప్పటికి బాగుపడతావు? ఇంతనిశ్చయంగా పెంకెగా కళ్ళతో నేనుచూచినవిషయాన్ని కప్పిపుచ్చాలని చూస్తావేమిరా? అంటేవాడు నామాట కొనకా

విని «లేదండీసార్ నేను తాగటం లేదండీ!" అని మళ్ళా అనటం నాకు ఆశ్చర్యం కలిగించటమేకాకుండా వళ్ళు మళ్ళీ మండించడంమూలాన చెయ్యిపట్టుకొని వేళ్ళచాటున దాక్కొని ఉన్న సిగరెట్టును చూపి «ఇప్పుడేమంటావురా" అని అన్నాను. మాష్టరును చూచినా ఆగిపోకుండా పొగను మేఘ మేఘాలుగా నాసికాపదనం పైకిపంపుతూ తనజీవిత ప్రాణాపానానికి ఆటంకం కల్పించిన నన్ను జూచి కన్నెఱ్ఱజేసిన సిగరెట్టుయొక్క నిర్భయత్వాన్ని కొంత కొంత తనలో స్ఫురింపజేస్తున్న గొంతుకతో ఆకుర్రవాడు «అది కాదండీ, మాష్టారూ! ఈ సిగరెట్టును మా అన్నయ్య కాల్చుకున్నట్లే కాల్చుకు చూస్తున్నానండి" అన్నాడు. ఈవిచిత్రమైన జవాబిచ్చిన కుర్రవాడు ఎవరా అని మొఖంమీద ముఖంపెట్టి చూద్దునుగదా మాపొరుగింటి కుర్రాడే.

ఉపాధ్యాయునకు ఇట్టి విపరీత అనుభవాలు లోనవటం ఒక్క మానవవర్గంతో సంబంధించిన విషయాలలోనే కాదు. జంతువర్గ దేవవర్గకు సంబంధించిన విషయాలలోకూడా ఇదే జాతకం. జంతువర్గంలో అండజములు స్వేదజములుకూడా ఉపాధ్యాయునిచూచి భయపడవు. అందాక ఎందుకు మాపెరట్లో ఆవులు గేదెలు కర్రబుచ్చుకెళ్ళినా నన్ను చూచి భయపడవు. మాపాలివాడు కర్రలేకుండా వెళ్ళినా భయపడుతవి.

ఇక దేవవర్గంలోకి వెడితే యమధర్మరాజుదగ్గర జరిగిన సంగతి చెప్పవలసివస్తున్నది. యమధర్మరాజు ఒకప్పుడు నిజ

భృత్యవర్గాన్ని పిలిచి «మీరు ఇంత కాలంనుంచీ జీవులతో పరిచయం కలిగియున్నారు. ముఖంచూచికాని మాటలధోరణిం బట్టికాని ఏజీవి భూలోకంలో ఎట్టి వృత్తిలోనున్నది చూచినా రా'' యని పృచ్ఛచేశాడు. భృత్యవర్గమంతా మౌనముద్ర వహించియున్న సమయంలో ఒకడులేచి "అయ్యా! అది అంత కష్టపుపనికాదండీ. ఏజీవినైనా ఏమయ్యా నీవు ఎక్కువగా పాపంచేశావని నిర్ణయించి "నిన్ను తప్తతైలంలో పడ వేయాలని ఆజ్ఞఅయింది" అంటే "చిత్తం" అనీ "నిన్ను ఉక్కుస్తంభానికికట్టి కీలుకీలుమీద వాతలువేయమన్నారు" అంటేమళ్ళీ అతడు"చిత్తం"అని అన్నాడా? అతడు భూలోకంలో తాలూకా గుమస్తా పనిచేశాడని గ్రహించాలనీ లేక పోతే మాట్లాడుతూ మాట్లాడుతూ చాలాసార్లు "తెలిసిందా" బోధపడ్డదా?" అని అన్నాడా. అతడు ఉపాధ్యాయుడని గ్రహించవలె''నని అన్నాడు. ఆభటుడు మాపాడుగాటి స్వరూపమురొక్క తద్భవమేమో అనుకొంటాను.

అప్పుడు యముడు ఒకఉపాధ్యాయుడిని పిలిపించి సంగతి సందర్భాలు కనుక్కొందామని "ఏమయ్యా! నీకు ఇక్కడ ఎట్లాఉంది?" అని అడిగినాడు. ఆజీవి "అయ్యా! మీ భటుల దౌర్జన్యం దుర్భరంగా ఉంది. వారిలో మానవత్వం పూర్తిగానశించి కాఠిన్యం నిర్దయ క్రూరత్వము దౌష్ట్యము... అని సాగించిన ఉపన్యాసం వినిపించుకోకుండా యముడు "అది కాదయ్యా వాళ్లుమీకు వేళకు తిండితిప్పలు సరిగా..." అని

ఏమో అనబోతున్న యముణ్ణి ఉపాధ్యాయుడు ఉరిమి చూస్తూ చెప్పేది కొంచెం విను. వేదప్రశ్నలూ నీవు చిరంటూ విను తెలియనిదేదైనా ఉంటే నిలబడి అడుగు తెలిసిందా ?" అని అభ్యాసప్రాబల్యంచేత అప్రయత్నంగా అన్నాడు.

ఆ నచికేతమహాకృతిగల బాలుని వదనముపైని సహాపాఠశాలలోని భయంకర యమయాతనహృదయంలో చీల్చుకొనివచ్చిన క్రొమ్మెరుంగులాంటి చిరునవ్వు మెరిసింది. ఆయన సంతోషించి ప్రస్తావనలూ యమలోకబాధలుపడ్డ జీవులకు ధర్మాలుబోధించటానికి యమలోకచరిత్ర చెప్పటానికి ఒక నైటు స్కూలు పెట్టి దానిని ఆఉపాధ్యాయునిగా నియమించినాడు.

ఉపాధ్యాయునికి దైవప్రపంచంలో జరిగే అనుభవాలనుగురించి ఎంతైనా వ్రాయవచ్చు. కాని ప్రస్తుతం ఇక్కడికి ఆపి ఆయనకు ఇంట్లో కలిగే గౌరవాన్ని గురించి తెలుసుకొందాము.

"మాతా పుత్రత్వస్య భూయాంసి కర్మాణ్యారభతే తస్యాం శుశ్రూషా పతితా యామపి" అనే ఆపస్తంబునిసూత్రాన్ని హారీతయనాళాలను ముడివేసికొని భార్యావిధేయుడై ఉండుటయేకాకుండా "ఉపాధ్యాయాద్దశాచార్య, ఆచార్యాణాం శతం పితా, పితుర్దశగుణం మాతా గౌరవే ణాతిరిచ్యతే" అన్న గౌతమసూత్రాన్నికూడా వల్లించుకొని నాకంటే అంతే ఉపాధ్యాయునికంటే తల్లిఅంటే నాపిల్లలతల్లి ఎక్కువ గౌరవింపతగినదని భావించి సేవిస్తున్న నాకు ఆమెవలన కలిగినగౌర

వాళ్ళని గురించి మననిచేసుకొంటాను.

మేము పెద్దబాడలో కాపురం చేస్తున్న కాలంలో మాయింటి ప్రక్కనే ఒక సబురిజిస్ట్రారు ఉండేవాడు. ఆయనభార్యకూ మాపిల్లలతల్లికి స్నేహం కుదిరింది. ఆవిడ డబ్బువిస్తారం కర్చు చేస్తూ తనయిష్టమువచ్చిన వస్తువల్లా కొనుక్కోటం చూచి మా మనిషి 'నీకుఇంతడబ్బు ఎక్కడనుంచివస్తుంది' అని అడిగిందట. అప్పటికి మామనిషికి బొత్తుగా చిన్నతనం అవటంమూలాన అల్లా అడిగింది. రిజిస్ట్రారుగారిభార్యకూ చిన్నతనమే. ఆమె "మగాళ్ళ జేబుల్లో రూపాయలుంటాయి. అవిమనకియ్యరు. ఆఫీసునుంచి ఇంటికిరావటంతోనే కోటువిడిచేటప్పుడు తలుపు చాటున నుంచుని కనిపెట్టి జేబులోగలగలలాడడాన్నిబట్టి వస్తు నిర్ణయాన్ని చేసికొని ఆయనకాఫీతాగటానికి వెళ్ళగానే జేబులోచెయ్యిపెట్టి ఒకటో రెండోతీసి దాచెయ్యాలె. ఆలస్యం చేస్తే కార్యం చెడుతుంది. పెట్టెలోదాచేస్తాను సుమా!" అని హితబోధ చేసిందట.

మాపిల్లది సంతోషించి మర్నాడు సాయంత్రం నేను కోటువిడవడం కనిపెట్టింది. జేబులో గలగలలాడినవి. దొంగతనం చేయరాదు అని రెండోచెవికి వినబడకుండా అరుస్తున్న అంతరాత్మ గొంతు గట్టిగా నొక్కిపట్టి 'సిరి తనంత తానావరించినన్ మోకాలడ్డుమరే' అనేపద్యాన్ని జ్ఞాపకంచేసుకొని నేను ఇంతలో స్నానానికివెళ్ళటంమూలాన దొరికినఅవకాశం వల్ల పుట్టినఅవకాశాన్ని ఊతగాగైకొని ధనలక్ష్మితో చేయి

చేయి కలుపుకొంటానికి వెళుతున్నానుగదా సంతోషంవల్ల తన్మయత్వంవల్ల ఊగిపోయే గాయకుడులాగ కాళ్ళ అందెల చప్పుడు కాకుండా సవరించుకొని మెల్లగా జేబులో చెయ్యి పెట్టి ఇట్లా పొడుగ్గావున్న వేమిటబ్బా ! అని రెండుతీసిందట. పాపము సీమసున్నపుముక్కలు అవి !

ఆరోజు ఆమెముఖముపైన ఏర్పడిన భృకుటీమూ, విషాదచ్ఛాయలూ, దానితరువాత నేను యీ మాష్టరీవృత్తిని గురించి ఎన్నిఉపన్యాసాలిచ్చినా దానిఉత్కృష్టతనుగూర్చి ఎంతబోధించినా విడిపోలేదు, సరిగదా పైగాఆవిడవల్ల బైటే కాకుండా ఇంట్లోకూడా ఏమిపాఠాలు చెబుతారు లెండి అనివెక్కిరింతలు తినాలిసివచ్చింది.

అంతటితో ఆగక స్కూలువిషయాలలోకూడా జోక్యము కలుగజేసుకొంటూ అక్కడ జరిగిన సంగతులను ఎప్పటి కప్పుడు పిల్లసమూహాన తెలిసికొంటూ నన్ను ఎత్తిపొడుపులకూ వెక్కిరింతలకూ లోనగునట్లు చేసింది. స్కూలులో ఏఅవమానంజరిగినా దాన్ని ఆప్రహరీగోడకు లోపుననే వదలి ప్రేయసీప్రియవదనసందర్శనాభిలాషతో త్వరితగతిని ఇంటికి పోవటమే నాఅలవాటు. మామూలుగానే గబా గబా వచ్చేస్తూన్నాను ఇంట్లోకి. గడపలో కాలుపెట్టేసరికి నాభార్య Hold on అని కేక వేసింది ఇదేమిటి ఎవరైనా కుర్రాడు ఇక్కడకుకూడావచ్చి అన్నాడా అనుకొని ఝల్లుమన్న గుండెను కుదుట పర్చుకుంటూఉంటే ఆవిడ "ఇటు ఇటు నేనే

Right Right అనే శాంకా న్వినింటూ నా దృష్టిపై బడి దొర్లటం మొదలుపెట్టింది.

స్కూలులో బయలుదేరిన అల్లరి ఇంట్లో కూడా వ్యాపిస్తున్నదే. ఇక జీవించటం ఎంత దుర్భరమూ అనిపించింది. సంగతి ఏమిటంటే: ఒకరోజున పాఠశాలాంతరపరీక్షకు పోయే బాలురకు నేను చరిత్రాత్మకమైన ఒకానొక విషయాన్ని చెబుతూ, తాత్కాలికముగా కలిగిన దేశాభిమానంతో కూడిన ఆవేశంతో ఒక్కొక్కప్పుడొక్కొక్కో దీర్ఘసమాసాలు వేసుకుంటూ మహావేగంతో పాశ్చాత్య మోటారు వంటి వేగంతో ఉపన్యాసాన్ని నడిపిస్తూ ఉంటే కుడివైపునున్న బెంచీలవారిలోనున్న కుర్రాళ్లల్లో ఎవరో Hold on అని కేకవేశారు. వారు ఎవరో కనుక్కొని నిలిపి మిగిలిన దాన్ని కోపంతో అటు తీవ్రంగా చూస్తుంటె ఎడమవైపునున్న బెంచీలలో ఎవరో వెనుకనుంచి Right Right అని కేకవేశారు. ఈ రెండువైపులనుండి వచ్చిన శబ్దాలు నాగొంతును పట్టుకొని మాటాడకుండా నొక్కేసినవి. నా తల గిర్రున తిరగటమే కాకుండా రెండువైపులా నాకా పాడుగాటి కుర్రవాడి స్వరూపమే ప్రత్యక్షమైంది.

మాతృభూమికైనా తండ్రికియును తల్లికియును ఆచార్యునియందు గౌరవం గరిగ్గానుంచి మాతృదేవోభవ, పితృదేవోభవ అనే వాక్యార్థము బోధగానము నాయినా తండ్రిదైవము తల్లిదైవము అని నేర్పారు. వారు అని నేర్చుకొని కాసేపుండి,

'నాన్నా ! నీవు దేవుడివా?'

'అవును నాయనా'

'అమ్మా?'

'అమ్మా దేవుడే.'

'అయితే నేనో' అన్నాడు.

నాకేంచెప్పాలిసింది తోచింది కాదు. చివరకు "నాయినా నీవు మంచి భక్తుడవు. మిమ్మల్నిద్దర్ని పూజసేయటానికి" అన్నాను. మావాడు చిన్నముఖం వేసుకొని "కాదు నాన్నా. అమ్మాదేవుడూ నీవు దేవుడూ అయితే నేను చిన్న దేవుడిని నాన్నా!" అన్నాడు. వయస్సు యేడేండ్లయినా ఆలోచించేశక్తి ఉంది. కాబట్టి వీడు ఇట్లా అన్నాడని మాటలు వచ్చిరాని స్థితిలో ఉండగా మా అమ్మాయి పిలిచి 'అమ్మ దైవము, నాన్న దైవము' అని అమ్మాయికి చెపితే అది పరుగెత్తుకుంటూ తల్లిదగ్గరకుపోయి "అమ్మా, అమ్మా, అమ్మ దైవము, నాన్న దైవము" అని చెప్పింది. "ఎవరు చెప్పారే నీకు ఈ మాటలు" అంటే పైగా "నాన్న" అన్నది. వాళ్ళమ్మ ఘుమఘుమలాడుతూ నాదగ్గరకొచ్చి పసిపాపలకు ఏమిటీ పనికిరాని మాటలు చెబుతారు. వాళ్ళకేం తెలుస్తుంది. ఏం మాటలు మీ గొప్పకే అంటారు. చాలులెండి మీరు చెప్పుచేటం. ఏమి నాన్నా వింటే నవ్వుతారు. ఇకలేవండి" అని తప్పిపోయింది.

ఇక నా మనసు తృప్తి అనోగొడవ. 'కాలంగట్టుల

పైన నేను యూనివర్సిటీలో అయినా సంపాదిస్తే ఈనాటి కాలంలో కాస్త కాఫీ, టీలూ, గుడ్లు, గాడిదం దాని కేక' అని ఎప్పుడూ గోలపెడుతు ఉండేది. ఒకనాడు నేను ఆమెతో 'అమ్మయ్యా! తొందరగా అన్నం పెట్టు ట్యూషన్ చెప్పుకుంటానికి పోవాలి' అని అన్నం పెట్టించుకొని తినివెళ్ళిపోయాను. రాత్రి, నేనూ, నా బావమరిది కూర్చొని భోజనం చేస్తుంటె ఆమె "నాయనా! మనవడి పక్షపాతాలాడి రాత్రిపూట పైన నియోగిస్తుంటారు గదా! పోషణం చెప్పుకొంటానికి ఇంత ప్రకాలింపరా?" అంటూ మొదలుపెట్టింది. "ఏదేమిటమ్మా. నేను పోషణం చెప్పుకొంటున్నానని నీకు ఎవరు చెప్పారు" అంటే "నాయనా నీవు ప్రొద్దున అంటివిగదరా పోషణం చెప్పుకోవాలి తొందరగా అన్నం పెట్టు" మని అన్నావు. ట్యూషన్ అనేమాట ఆమె నోట్లో పోషణంక్రింద మారిందని నాకు విచారమూ, మా బావమరిదికి నవ్వూ వచ్చినవి. ఇంట్లో సంగతి ఇట్లా వున్నది.

## 9

### మా — కష్టాలు

పిల్లలంతా "మాస్టరుబాబు" అని ముందరకే చెప్పుకొన్నాను. వాళ్ళెంతో పిచ్చివాళ్ళంతే. అంటే వాళ్ళు తమమ్మల్ని సరిగా అర్థంచేసుకొంటున్నారో పిల్లలు అంతే. వెనుకటికి ఒకయాచకుడు ఒక షాహుకారువద్దకు వెళ్ళి తను చదువుకొనిన

విద్యను గురించి చెప్పుకొని ఏదైనా యివ్వమని కోరినాడు. ఆశ్వైశ్వరాజు ఆయనతో పాఠశాలలో నాయకుడైన గిప్పాజాయ్యను ఉద్దేశించి, "ఆరింటికి వెళ్ళొచ్చావా? ఆడేమైనా ఇచ్చాడా" అన్నాడు. అక్కడ ఏదో ఇచ్చారు అంటే ఈయనకు కూడా యివ్వాలని బుద్ధిపుట్టినచ్చునని అనుకొని "ఆ" అన్నాడు యాచకుడు. వెంటనే నాపాలు కాను ఆయనా చేగుడు మళ్ళీ మాట్లాడకుండా ఉండేటట్లు "ఆడిస్తే ఈడిస్తాను. ఆడిగ్యకుంటే యీడా ఇస్తాను" అన్నాడట అట్లాగే మాజీవిత సందర్భములో కూడా వాళ్ళు సరిగా సూత్రాలను అర్థం చేసుకుంటే వీళ్ళు చేసుకోరు. వాళ్ళు చేసుకోకపోతే వీళ్ళు చేసుకోరు, అది పరిస్థితి

మా కష్టాలను అర్థంచేసుకొనకపోవటం పిల్లల్లో సాఖ్య లక్షణం. ఒకరోజున నేను క్లాసుకు వెళ్ళాను. మామూలుగా ఉండేవాళ్ళు కాక క్లాసులో ఒక క్రొత్త ముఖం కనిపించింది జీతంకట్టంచే యేకొత్తకుర్రాళ్ళ క్లాసులో కూర్చోనియ్యరాదు. అట్లా కూర్చోనిస్తే మాకు తంటా. ఈసంగతి నేను మనస్సులో నుంచుకొని 'అబ్బాయి, జీతం కట్టి పేరు వ్రాయించుకొచ్చావా' అన్నా. వాడు ఆరంభంలో వినయంగా నేనిలబడి 'లేదండీ' అన్నాడు. అప్పటి వాని ప్రవర్తన అనుమానింప వలసిన అవసరాన్ని కలుగజేయనందున "అబ్బాయి, మరి నీవు క్లాసులోనుంచి వెళ్ళిపోవాలి" అన్నా. వాడు మాట్లాడ లేదు. "ఏమోయి నీకే చెప్పేది, వెళ్ళాలి" అన్నా. వాడు

మళ్ళీ అల్లాగే నుంచున్నాడు. తలవంచుకొని సూక్ష్మంగా చూస్తే వాడి వినయం నా ధైర్యానికి కారణం అయిందో ఏమో "ఏమోయి, నీకే చెప్తుం. వెళ్ళకుండా అల్లా నుంచుంటావు ఎందుకు?"

మధ్యాహ్నం జీతం కడతానండి సార్. మధ్యాహ్నంకడితే సాధ్యాహ్నమే రా. మరి యీపూట పాఠంపోదండీ. పోతే నన్నేమంటావు—నడూ బయటికి. కాదండీ మాస్టారు, పాఠం పోతుందండీ. మళ్ళీ అదే నాదనా నడుస్తావ సహనవా? అంత కోపడితే ఎల్లాగండి సార్? మరిమంచిగా పో. నాకు కోపం తెప్పించకు. ఏమిటోయి ఆసెంకోసం వెళ్ళిపో.

నాకు ఎందుకిటికి పాఠం పోతుందండీ. అని వెంకి జవాబులు చెప్పడం సాగించాడు. క్లాసులో కుర్రాళ్లు నవ్వుతున్నారు నేను పెద్ద గొంతుకతో అధికారాన్ని అందులో పాటగ 'వెళ్ళిపోతావా గెంటి చమంటావా' అన్నా. అప్పుడా కుర్రాడు నన్ను ఉరిమి చూస్తూ గుమ్మంలోనే తల నుంచున్నాడు 'ఇక్కడనుంచున్నావేం మళ్లీ వెళ్లక' అన్నాను. 'ఇక్కడనుంచోకూడదం?' అన్నాడు. క్లాసంతా గొల్లున నవ్వింది. నేను గుమ్మంలోకివెళ్ళి పెద్దగొంతెత్తి అరవాలసి వచ్చింది. వాడు వెళ్తూ క్లాసులో ఉన్న కుర్రవాళ్ళతో ఓరే సుబ్బిగా వెళ్లుతున్నారో—నరసూ, వెడతా—ఒరో జాన్ పోతున్నారా—అని పేరు పేరునపిలిచి తాను వెళుతున్న సంగతి

వాళ్ళతో చెప్పటమే కాకుండా నకపేర పరండాగా తీసుకుపో తే దాన్ని చూపి (సాధారణంగా పేకలు తిరుగుతూ అక్కడ విశ్రమిస్తూ ఉంటుని) చూస్తాహా! ఇరొజితం కట్టకుండా పేరు వ్రాయించుకోకుండా వస్తున్నదీ అనిపోయినాడు. ఆకోపం మీద ఆ పూనకూడా తలిగించేసి మరీ పాఠంచెప్పాడు.

"జీతంః ట్రిపిణాళ్ళను క్లాసులోకి రానీయకూడదు' అనే ఆజ్ఞకు మేమయి లోబడవలసిన సంగతి నాకు తెలుసుకోను.

ఉపాధ్యాయుడు ఒక సెన్సులో చెప్పుతుంటే గుర్తించాడు ఇంకో సెన్సులో అర్థంచేసుకొంటాడు. 'సనువుగానిచోట అధికుల మననాము. కొండమద్దమాంకు కొంచెమై యుండదా' అనే వాక్యంలో 'టంకోసాంలోఉ2 కొండ మద్దమంకు' అనే వాక్యానికి అర్థం కొండఅద్దమంటూ ఒకటి ఉంటుంది కాబోలు. కొండమెలుకులూ కొండమెలుగులు మోస్తున్న కొండ అద్దాలుంటవి కాబోలు నని ఎవ్వరో అనుకొనేవాడిని నాను ఉుకు నేను చిన్నతనంలో.

లాడ్డ్ అల్లిన్స్ డాటరు అనే దాన్ని సక్రమంగా జరిగించిన తర్వాత అనుకోకున్న I will row you over the ferry not for the silver bright, but for the winsome lady అనేవాక్యానికి అర్థమేమిటోయి అని కుర్రవాడిని అడిగితే కుర్రవాడు, 'నేను డబ్బుకోసం, అనపడి మిన్నులను దాటెయ్యను, అప్పిల్లను నాకిస్తే దాటేస్తాను' అని పడవవాడు అన్నాడని నాకు చెప్పినాడు.

ట్యూడర వంశంలో మేరి అనే రాణి ఉండి ఆరాణి తరువాత రాజ్యానికి ఎవరు వచ్చారు అన్న ఉద్దేశంతో Who followed Mary, అని పిల్లవాడిని అడిగితే వాడు Her little lamb Sir అని జవాబు యిస్తాడు Mary and her lamb అనే పద్యాన్ని జ్ఞాపకం తెచ్చుకొని.

ఒకమారు నేను పాఠం చెబుతూ 'అపాయమునుండి తప్పించుకొనుట' అనే విషయాన్ని గురించి బోధిస్తూ నేను వకనాటి అపాయము నుండి తప్పించుకొనిన ఘటన గురించి చెప్ప మొదలుపెట్టాను. మేము కొందరం కొండపైన చూడటంనిమి త్తం వెళ్ళి అపురాణమైన శిథిలమైన ఆకోటనూ, ఆ నాశనాన్ని అదేపనిగా చూస్తున్న ఆకోటబురుజులనూ పూర్వపు రాజులు ఉపయోగించిన ధనపుకొట్లూ ఏనుగశాలలూ వెడల్పు చెరువూ మొదలైనవాని విషయమై చెప్పి ఆ వెడల్ప చెరువులో స్నానానికి దిగి బాగా రాకపోయినా ఈదుతూ కొంచెము లోతునీళ్ళల్లోకి వెళ్లి ఇంకేముంది—చావటానికి సిద్ధమైనాను అనేసరికి 'చచ్చిపోయి నారా మాస్టారూ' అన్నాడు వక కుర్రవాడు దీనవదనంతో. అట్లా అప్రయత్నంగా వాడి నోట వెంట వచ్చిన మాటకు క్లాసం తా విరగబడి నవ్వింది. వెంటనే ఆకుర్రవాడు తన తెలివితక్కు వతనానికి సిగ్గుపడి నవ్వి ఊరుకొన్నాడు.

అదీ వక అదృష్టమే. పూర్వము బిక్కర్‌స్టాఫ్ అనే ఆయన ఒకానొక పెద్దమనిషితో "నీవు ఫలానిరోజున పరలోకగతు డవు కాగలవు. నీజాతకఫలం అలాఉంటుందని చెప్పాడు. ఆ పెద్ద

వానిపికూడా జ్యోతిషం తెలిసినవాడే. ఆయన నేను ఆరో జుకు చావని వ్రాశాడు. ఈ ఇద్దరు పండితులలో ఎవరు గెలుస్తారో అని పట్టణంఅంతా ఉత్కిపోతున్నారు. సరే అను కున్నరోజు వచ్చింది. ఒక వేళ చస్తానేమోనని ఆ పెద్దమనిషికి అనుమానం కలిగి అయినా చూద్దామని వరండాలో కుర్చీవేసు కొని కూర్చున్నాడు. ఆయన వేసిన పాట్రిడ్జి సరిగ్గా ఆగం టవచ్చింది. చావు రాలేదు. సరిగ్గా ఆనిమిషము వచ్చింది. చావలేదు. పాట్రిడ్జి తనకు చావురాలేదని సంతోషించి లేచాడు. ఇంతలో ఎవరో 'ఇంటిముందు చావుగంట కొట్టు తూ వస్తున్నాడు. ఇతడు కిటికీలోనుంచి తొంగిచూచి 'ఎవ రుచచ్చినారు' అని అడిగితే 'పాట్రిడ్జిగారు చనిపోయినారండీ' అని జవాబువచ్చింది. నేను బతికే ఉన్నానురా అని యెంత మొత్తుకున్నా వినకుండా వాడు గంటకొట్టుకుంటూ వీథివెంట పోయినాడు.

ఇంకాకొంచెం సేపటికి వాళ్ళ నోటుముందునుంచి వాన్ని పెట్టెలోపెట్టి తీసుకొనివెళ్లారు. ఎవర గ్యా పోయింది అని అంటే పాట్రిడ్జిగారు అనేజవాబు వచ్చింది. ఈవిధంగా ఆయ నకు జరగవలసిన ఉత్తరక్రియలన్నీ జరిగినవి.

పాట్రిడ్జి ఒకవీథినిబడి 'నేను బతికిఉన్నానర్రో' అని కేకలువేయుటం మొదలుపెట్టాడు. అప్పుడు బికర్‌స్టాఫ్ ఆవీ థులవెంట తిరిగేవ్యక్తి పాట్రిడ్జియొక్క భౌతికశరీరం కాదని, అతని స్పిరిట్ అని వాదింప సాగించాడు. అతడు బ్రతికి

ఉన్నా ఇట్లా అనకుండా అతనిని చదివించినవాళ్లలో లెక్క వేశారట. మాకుర్రవాళ్ళు ఇంతటితో పోనివ్వటం నా అదృష్టమే కదా అనుకొన్నాను.

మేము ఒకవిధంగా చెబితే వాళ్ళకు ఇంకోవిధంగా అర్థం అవుతుందన్న విషయంలో నేను ఇంకా చెప్పవలసింది ఏమి లేదు. కుర్రవాళ్లు యిచ్చిన ఈక్రిందిజవాబులు ఈవిషయాన్నే బలపరుస్తవని ఉదహరిస్తున్నాను.

(1) సంమూలి అంటే వనం నుండి దొరికే ఒకవిధమైన మూలిక. (2) జార్జి IV గురించి వ్రాయుమన్న ప్రశ్నకు జవాబుగా ఈయన ఒకరకం సిల్కు కనిపెట్టినాడు దానికే జార్జి IV సిల్కు అంటారు. (3) శృంగార నైషధమును కావ్యమును శృంగారుడు నైషధుడు అనే ఇద్దరు కవులు వ్రాయటంచేత దానికి ఆపేరు కలిగింది.

# 10

## తర్జుబా - ఏ - ఉస్తాద్

స్కూలుమాస్టరీ చాలా హాయిఅయిన పని అనీ మాస్టరు కాలుమీద కాలేసుకొని నిశ్చింతగా జీవించవచ్చుననీ అంతా అనుకొంటారు.

అంతటితో ఊరుకోక తమవృత్తిలో ఒడిదొడుకులూ, కష్టాలూ అపరిమితంగా ఉన్నవని కూడా ప్రతివాడూ అనుకొంటాడు.

ప్లీడరు అంటాను: "మనుస్మృతిలో ప్రతిదీ ఇంకోటి లేదండి. ఎవరో ఒకడొస్తాడు. ఆ మనిషికీ అతని పెదతండ్రి గారి కుమారులకూ ఉండుకున్న తగాదానుగురించి విషయాలన్నీ తికమకలుగా చెప్పుతాడు. అంతా ఒక పెను చేసి ముళ్ళుతాడు. ఆ ముళ్లు అన్నీ విప్పుకొని ప్రధాన సూత్రాన్ని గ్రహించాలె. వాళ్ళ ఆస్తి వివరాలూ పంపిణీలలో వచ్చిన భాగాలూ వాళ్ళ దొడ్డిగోడ వెడల్పు దగ్గరనుంచీ జ్ఞాపకం ఉంచుకొని "లా"సు నా పార్టీ పక్షం లాగేటట్టు దానికి తర్కపాణం చేసుకోవాల్సివుంటుంది. ఒకొక్క విషయం తిన్నగా తెలుసుకోటానికి చదవవలసిన పుస్తకాలు చదవాలె. బోలెడు పుస్తకాలు తిరగెయ్యాలె. ఇంతా కష్టపడితే కేసు గెలవనూ వచ్చు, గెలవక పోవనూ వచ్చు; నాలుగు రాళ్లు రానూ వచ్చు రాలక పోవనూ వచ్చు.

చీ! ఛీ! సధవ బ్రతుకే డీ. ఎక్కడైనా స్కూలు మాస్టరీ అయినా సంపాదించక పోతిని. హాయిగా కాలు మీద కాలేసుకొని కూర్చుని ఏవో కొన్ని ముక్కలు చెప్పి నాయింత్రాసి కల్లా నెలనెలా ఠంచనుగా రావచ్చు.

క్రిందటి సంవత్సరం భూమి గుండ్రంగా ఉండి ఈ సంవత్సరం చప్పున మారి బల్లపరుపు కాదుగదా! ట్రయాంగిల్ యొక్క మూడు యాంగిల్సూ కలిసి

ఎప్పుడూ రెండు రైట్ యాంగిల్సే! నిమ్మకాయ ఎగరేస్తే చటుక్కున క్రిందనే పడుతుంది గాని, (మా "లా" లాగ గ్రావిటేషన్‌లా మారి) పైకి ఎగిరిపోదు! అవును నాలుగు కాళ్లు

అన్న విషయాన్ని ఏ పుస్తకాల్లో తీర్చా నన్నట్టు లేదు. రాత్రి అధ్యాపకుడికి వృత్తికి సంబంధించిన విషయాన్ని ఒకసారి గనక క్షుణ్ణంగా తెలుసుకొన్నాడా ఇక బాధ లేదు. ఎన్నాళ్ళు చెప్పినా ఆ విషయమే చెప్పవచ్చు. ప్లీడర్లో అలాకాదు ఏరోజు కారోజు క్రొత్త విషయాలు నేర్చుకోవాలె. ఇబ్బంది బాధ. ఈ వృత్తి కంటే ఏదైనా మంచిదే.”

ఇక డాక్టరు సంగతి. ఒకరికి టైఫాయిడ్ జ్వరం వస్తుంది. మందు ఇస్తూనే ఉంటాడు, జ్వరం ఎక్కువౌతూనే ఉంటుంది. సంధి పుడుతుంది. ఇన్జెక్షన్ ఇస్తూనే ఉంటాడు, పోసే మందులు పోస్తూనే ఉంటాడు, జ్వరం తగ్గదు. పాపం, చావు బ్రతుకులతో కూడిన విషయమాయె అదీ! రోగి బంధువులు ఆయనను రాత్రుళ్ళు నిద్రపోనీయరు. గంట గంటకూ వచ్చి లేపుతూనే ఉంటారు, రోగికి బాధ ఎక్కువగా ఉందంటూ. ఇట్లాగ ఒక రోజు కాదు రెండు రోజులు కాదు బ్రతుకంతా ఇదే గోస ఆయె!

డాక్టరు విసుక్కొని, “ఛీ వెధవ బ్రతుకు! నిన్న గండం నూరేళ్లు ఆయుష్షులాగుంది. లాయర్ కోర్టు కెడతాడు ఏవో తోచిన రెండు లా పాయింట్లు చెబుతాడు. కేసు గెలుస్తే గెలుస్తుంది, పోతే పోతుంది గెలవక పోయినా, అంత ప్రమాదం ఏమీ లేదు. పోతే ఆస్తి పోతుంది గాని ఎవరి ప్రాణాలూ పోవు” అని అనుకుంటాడు.

“పోనీ స్కూలు మాస్టరే అయినా బ్రతికిపోయేవాడ్ని. పది గంటలకల్లా బడికి వెళ్ళి కడుపులో చల్ల కదలకుండా

కుర్చీలో కూర్చుని తోచిన ముక్కలు రెండు కుర్ర వాళ్ళకు చెప్పి సాయంత్రానికి నిశ్చింతగా ఇంటికి రావచ్చు. మళ్ళీరమ్మని వేచేవారుండరు" అని అనుకుంటారు.

అదీగాక అధ్యాపకుడు చెప్పే విషయాల్లో చిన్న ప్రమాదాలు వచ్చినా కొంప మునిగిపోయేదేమీ లేదు. మందులు కలపటంలో కనుక కాస్త పొరపాటు వచ్చిందో రోగి ఠకీమని చస్తాడు. వ్యాపారం చేయటంలో ఒకవేళ ఏదైనపొరపాటువచ్చినా ప్రమాదమూ లేదూ. తరువాత దానిని దిద్దుకోనూ వచ్చు. ఉపాధ్యాయుడు తెలిసో తెలియకో భూమి బల్లపరుపుగా సిబ్బిరేకులాగ ఉంటుందని చెప్పాడనుకోండి. అల్లాగ చెప్పినా ఏ అఘాయిత్యం జరగదే! భూమి సిబ్బి రేకులాగ ఉందనా, అప్పడాలకర్రలాగ ఉందన్నా తక్షణం పిల్లల దైనికజీవితంలో వచ్చే ఉపద్రవమైన నష్టం ఏమీ లేదు!

మందులు ఇచ్చే విషయంలో డోసు కొంచెం ఎక్కువ పడ్డా, తక్షణం రోగం ఎక్కువ కావటమో, ఖర్మం చాలకపోతే నాటుచావటమో సంభవిస్తుంది. చదువు చెప్పటం అల్లాగ కాదు.

ఒక రైలు గంటకు ముప్పైమైళ్ళ వేగంతో పోతున్నది. దాని వెనకాల నాలుగు గంటల ఆలస్యంగా మరో బండి బయలుదేరి గంటకు నలభై మైళ్ల వేగంతో పోతున్నది. ఈ రెండు బళ్ళూ ఎన్ని మైళ్ళుపోయినతరువాతకలుస్తాయి? అన్న లెఖ్ఖ చెప్పటంలో ఏదైన పొరపాటు వచ్చినా ఆ రెండు

రైళ్ళూ కొట్టుకోనూ కొట్టుకోవు, ఎవ్వరికీ ఆపదా రాదు.

ఇల్లాగ, పాపం డాక్టరు అనుకొని తనవృత్తిని గురించి అసహ్యపడుతూ ఇతరవృత్తులు హాయి అయినవి అనుకొంటాడు. ఏవృత్తిలో ఉండేబాధలు ఆవృత్తిలో ఉన్నాయి. ఎవడి కిష్టం వాడికే తెలియాలి ఇతరులకేం తెలుస్తుంది !!!

అదేం ఖర్మమో ప్రతివాడూ స్కూలు మాస్టరీ వృత్తిమీదికి దండెత్తుతాడు. అన్నివృత్తులలోకి మాస్టరీ పనిహాయి. వాళ్ళకు కావలసినన్ని సెలవలు. శనివారం సెలవ. ఆదివారం సెలవ. పండగ పండగకూ సెలవ, చలేస్తే సెలవ, ఎండగాస్తే సెలవ; వానకురిస్తే సెలవ, వరదవస్తే సెలవ, ఉన్నఊళ్ళో ఉత్సవమైతే సెలవ, ప్రక్కఊళ్ళో బాజావాయిస్తే సెలవ. మాస్టరుకేమండీ మహారాజూ అంటారు.

అధ్యాపక వృత్తి అంటే అదో చక్కని గులాబీ పూపాన్పు అనుకొంటారు. అలాగ అనుకొన్నా గులాబి పూపాన్పులో కూడా ముళ్లు వుంటాయి. ఉపాధ్యాయుడికి ఉండే కష్టసుఖాలు ఏమిటోయిక చూద్దాము.

౨

## మాస్టరు—ఒక క్లాసు

ఈ వృత్తి నిజానికి, ఇతరులు అనుకొన్నంత హాయిఅయినది కాదు. ఉపాధ్యాయుడికి ఉండే బాధలు ఉండనే ఉన్నాయి. పై అధికారుల వద్దనుంచి మొట్టికాయలూ, కుర్రవాళ్లదగ్గర వెటకారాలూ, వెక్కిరింపులూ, పరాభవాలూ, అధ్యాపకునికి

చచ్చేటంత విసుగు పుట్టిస్తాయి.

మొదటి సంగతి మాస్టరైన వాడు క్లాసులో అల్లరి లేకుండా చేసుకొని పాఠం చెప్పుకోటం ఎంతకష్టమైన పనో ఇతరులకు ఎవ్వరికీ తెలియదు. క్లాసులో నలభై మంది కుర్రాళ్ళుంటారు. ఆ నలభైమందీ నలభైరకాలు. ఒక్కొక్కడిది మనఃప్రవృత్తి ఒక్కొక్క మోస్తరు. పిల్లలందరకీ ఒక్కటే పాఠం చెప్పాలి. నలభై అడవి మృగాలను పట్టటం అంతకష్టం కాదు. ఎందుచేతనంటే, అవన్నీ ఒక్కమోస్తరు మనఃప్రవృత్తి గలవిగా పుట్టినవి కాబట్టి. ఆవులన్నిటికీ గడ్డి ఇష్టము, ఒక దానికి గడ్డి ఒక దానికి వంకాయకూర ఇష్టం అంటూ లేదు. అయితే నలభైమంది గల ఒక క్లాసులో ఒక్కొక్కడికి ఒక్కొక్క విషయంలో అభిరుచి. భిన్న ప్రకృతులు, భిన్న రుచులతో కూడిన ఆ సమాజాన్ని సన్మార్గంలో ఉంచే కష్టం ఆ పని నిర్వహిస్తున్న వాళ్ళకే తెలుస్తుంది.

ఈ భిన్న భిన్న ప్రకృతులు గల క్లాసులో ఒకడికి బొమ్మలంటే ప్రాణం. చరిత్ర పాఠం ఎంత కష్టపడి చెబుతున్నా వాడికి రవ్వంత అయినా రుచించదు. ఏదో మంచి విషయం ఆవేశంతో చెప్తూ ఉంటే, వాడు ఆ చెప్తూఉన్న మాస్టరు బొమ్మ వికృతంగా గీస్తూ ఉంటాడు. ఉత్తమ ఉపాధ్యాయుడైనవాడు ఆకుర్రవాడికి యూక్లిడ్ ఇరవైయో ప్రాపోజిషన్ అర్థం అయ్యేటట్లు చేయాలని ప్రయత్నం చేయక వాడి అభిరుచిని కనిపెట్టి, దానికి దోహదం చేస్తే వాడు ఏగొప్ప చటర్జీయో, శాపిరాజో

అనృతాడు. లేదా వాణ్ణి తిట్టి, యూన్నిటే వాడి మనస్సుకు కొంచెం కోపంగా ఎక్కువైతే పుష్మించి వాడు పూనుకుంగా చప్ప ఊరుకొంటాడు.

మరొకడికి కవిత్వం అంటే ఇష్టం. వాడూ ఇలాగే పాఠం వినడు. నిజముగానే కాలేజీలో నేను చదువుతున్నప్పుడు నిజంగా జరిగిన ఒక చిన్న సంఘటన తార్కాణ ప్రాయంగా చెబుతాను. లెక్చరర్ షేక్స్పియర్ నాటకంమీద వ్యాఖ్యానం చెబుతున్నారు, వేరీవరం ఎడిషన్ లోనుంచి. నేనూ నాప్రక్కనే కూర్చున్న స్నేహితుడు ఒకాయన నా ఆ వ్యాఖ్యానం ఒక్కముక్క అయినా వినలేదు. మొత్తం కలిసి ఆయన మీద ఒక పద్యం వ్రాశాము. అంతా జ్ఞాపకం లేదు. "ఊరక నే నాగేశమాటకి తిట్టు, కాని చెప్పిందే మళ్ళ ఊకపట్టు, ఘట్టి ఘట్టయ్యను బలాయించిఘట్టూ" అని ఏదో వ్రాసి ఆయన వెళ్ళిపోయిన తరువాత అందరికీ వినిపించాము.

ఆలాగే వృక్షశాస్త్రంలో అభిరుచిఉన్న కుర్రవాడికి హెన్రీ ఎనిమిదవ భార్యలైతేనేం, తళ్ళికోట యుద్ధం ఎల్లా జరిగితేనేం? అనే వాడి ఉత్సాహాన్ని కాపాడటం కష్టం.

ఇల్లాగ భిన్నరుచులు గల బాలురను పెట్టుకొని వివిధరీతుల వారికి బోధిస్తున్న ఉపాధ్యాయులలో ఉత్తమ ఉపాధ్యాయుడికి ఎంతో కష్టం ఉంది.

3

విద్యార్థుల మనఃప్రవృత్తులు, అభిరుచులు, అభిమాన

విషయాలు కనిపెట్టి, వారి భవిష్యత్ జీవిత పథాలను గురించి ఎవరు పోవాలసిన దారిలో వారిని నడిపించటంలో ఉంది ఉపాధ్యాయుడి కష్టమంతా.

విద్యార్థుల మనస్సుకు ఏ విషయాలు ఎక్కుతాయి. ఏ విషయాలు అంటవు అన్న సంగతి కూడా మేస్టరుకు తెలిసి ఉండాలె.

ఆర్యుల పాఠం చెబుతూ ఆర్యులు మన దేశానికి ఎప్పుడు వచ్చారు ? అని అడిగాను ఒక నాలుగో క్లాసు కుర్రాణ్ణి : చాలా కాలంక్రింద వచ్చారు అని వాడు పుస్తకంలోని మాట చిలక లాగ పలికాడు. అంతటితో నేను ప్రశ్నించడం ఆపుకోవలసింది. ఎనిమిదేండ్ల కుర్రవాడికి, టైము సెన్సు ఉండదన్న సంగతి నేను జ్ఞాపకం తెచ్చుకోవలసింది. ఇంకా తెలుసుకొందామని నేను, తెలివి తక్కువగానే అనుకోండి, చాలా ఏండ్లు అంటే షుమారు ఎన్ని ఏండ్లో ఊహించి చెప్పగలవా అన్నాను "ఆ" అన్నాడువాడు. ఒక్క నిమిషం మౌనంగా ఉన్నాడు. ఊహకు తోచింది కాబోలు సంతోషంగా గర్వంగా అన్నాడు. "ఇరవై, ముప్పై సంవత్సరాలు క్రితం వచ్చి ఉంటారండీ" అని. వాడి ప్రాణానికి ముప్పై సంవత్సరాలు చాలా కాలమని తోచింది. అంతకంటే వాడు ఊహించలేకపోయినాడు. మనస్సు పరిపక్వాన్ని గుర్తించకుండా బోధన ప్రారంభిస్తే ఇల్లాగే జరుగుతుంది.

మాస్టరు చెప్పే విషయం కుర్రవాడి మనస్సుకు అందనిది అయితే, వాడు తనకు తోచిన రీతిని అర్థం చేసుకొంటాడు. నే

నొకసారి 'Lord Ullin's Daughter' అనే ఇంగ్లీషు ఖండ కావ్యం చెబుతున్నాను అందులోని రెండు పంక్తులు, I will row you over the ferry, not for the silver bright but for the winsome lady అనేవి వ్యాఖ్యానం చేసి చెప్పిన తరువాత మళ్ళీ ఆ కుర్రవాణ్ణి ఆ పద్య పాదాలకు అర్థం చెప్పమంటే వాడు అన్నాడూ నిన్ను రేవు దాటిస్తాను. కాని నీ డబ్బు నా కక్కరలేదు. కానీ ఆ చక్కని పిల్లను మటుకు నా కిచ్చేసెయ్యి అని. అదెటా అర్థం!!

౮

## ప్రశ్నలు — జవాబులు

మనం అడిగితే ప్రశ్న కుర్రవాడికి అర్థం కాకపోయినా మనం అనుకొన్నట్లుగాక ఇంకోవిధంగా అర్థం అయినా విపరీతమైన జవాబులు వస్తయ్యి.

ఒక కుర్రవాడికి జబ్బుచేసి చాలరోజులు బడికి రాలేదు. ఆ తరువాత ఆ అబ్బాయి వచ్చినప్పుడు టీచరు అతన్ని కుశల ప్రశ్నలు వేసి, ఇప్పుడు కులాసాగా ఉన్నావా అని అడిగి పాఠాలు చాల పోయినాయని నొచ్చుకొని "అయితే నీవు ఎప్పటినుంచి రాలేదూ" అని అడిగాడు. ఆకుర్రవాడు పాఠాలు పోయినాయే అన్న సంగతే అనుకొంటూ, కృష్ణదేవరాయులు గజపతులను జయించినప్పటినుండి నేను రాలేదండి అని చప్పున అనేశాడు.

ప్రశ్నకు జబాబు తెలియనప్పుడు పిల్లవాడు తెల్లబోయి చూస్తాడు. అల్లాంటప్పుడు వాడ్ని భయపెడితే వాడు గాబరా పడి విపరీతమైన జబాబు ఇస్తాడు.

ఒకసారి ఒక ఇన్‌స్పెక్టరు ఓ స్కూలు తనిఖీకి వెళ్ళాడట. స్కూలు పరిస్థితి ఏమీ బాగుండలేదు. ఒక్కడికీ ఒక ముక్కా రాదు మాస్టర్లేమీ కష్టపడి చెప్పలేదని ఆయనకు తోచింది. పైగా మాస్టర్లకైనా ఏమైనా వచ్చునా అని సందేహం కలిగింది. కుర్రవాళ్ళకు బొత్తిగా భాషాజ్ఞానంలేదు ఈ పరిస్థితులుచూచి ఆయన చాలా విసుక్కొని కోపంతో క్లాసువంక చూస్తూ, అయితే పోనీ నైషధం వ్రాసిందెవరు? అని అడిగాడు. అందరూ తెల్లముఖాలు వేశారేగాని ఒక్కడూ చెప్పలేక పోయినాడు. ఆయన మరీ కోపంతో ఓ కుర్రవాడి వంక తీక్షణంగా చూస్తూ ఎవర్రా వ్రాసింది? చెప్పవేం? అన్నాడు కళ్ళెర్రజేసి. ఆ కుర్రవాడు భయపడిపోయి బిక్క ముఖంతో నిలబడి నేకాదండి సార్ అన్నాడు.

ఇన్‌స్పెక్టరు ఆవశంగా గబగబా హెడ్‌మాస్టరు గదిలోకి పోయి, కుర్రవాళ్ళ భాషాజ్ఞానం ఎంత అధోగతిలో ఉందో ఆయనకు తెలియజెబుతూ, ఎంత కోపంలో ఉన్నా నవ్వువచ్చే విషయం కాబట్టి కొద్దిగానవ్వాడు. ఆయనముందు హెడ్‌మాస్టరు కూడా నవ్వాడు. దాని తరువాత ఇన్‌స్పెక్టరు గారికి కోపం శాంతింప చేయాలన్న ఉద్దేశంతో, అయ్యా,

కుర్రవెధవ గదండీ, ఏదో భయపడ్డాను మీరు కొడతారని. వాడేరాసి ఉంటాను లెండి. అందులో సందేహం ఏమీ లేదు. ఇప్పటి కాలం కుర్రవాళ్ళంతా. అంతేగదండి. అల్లరి వెధవలు అన్నారు ఇక ఆ ఇన్స్పెక్టరు ఎవర్ని ఏమంటాను వెళ్ళి పోయినాడు.

౫

## మాస్టరు

కుర్రవాళ్ళ మనః పరిపక్వాన్నే కాకుండా వాళ్ళ మనస్సులకు చెందిన ఇతర ప్రవృత్తులను కూడా అధ్యాపకుడు గమనించాలి. బాల బాలికల మనస్సులు మహా సున్నితాలు. వాళ్ళతో ఎంతో సంతోషంతో ఉత్సాహంతో మెలగాలి. మనకున్న కష్టాలు మరచిపోయి, మన హృదయాన్ని రాచి రంపాన కోస్తున్న దుఃఖాలను నెట్టేసి, ఆకాసేపూ వాళ్ళతో కలిసి మెలిసి విద్యాబోధన చెయ్యాలి. విద్యాగురువు ముక్కోపి కాకూడదు. అల్లాంటి కోపాన్ని విద్యార్థులు సహించరు: నేను విజయనగరం కాలేజీలో చదువుతున్న రోజులలో ఒకమాస్టరు ఉండేవాడు. ఆయనకు చాలా కోపం. బి. ఏ. క్లాసుకు పాఠం చెబుతూ ఉండేవాడు. కుర్రవాళ్ళు ఏదో అల్లరి చేశారు. ఆయన మండిపడి, మీకు ఇక పాఠం చెప్పనని వెళ్ళిపోయినాడు. ఆయనకు అంతకోపం రావాల్సిన విషయం ఏమీ లేదేనని మేమంతా అనుకొన్నాము. సరే, ఆ కో

అల్లాగ గడిచిపోయింది. మర్నాడు మళ్ళీ ఆయన పాఠము ఉంది. ఆయన మామూలుగానే వచ్చి పాఠం చెప్తున్నాడు. మళ్ళీ ఆ దేమో_స్తరు అల్లరి సాగింది.. ఆయన మళ్ళీ మండిపడి మీాకు నిన్ననే చెప్పాను; ఇల్లాంటి ప్రశ్నలు అడగరావని. బుద్ధి లేదు. అన్నాడు. బుద్ధిలేదు అనేటప్పటికి చాలా మందికి కోపం వచ్చింది. ఒక అతను లేచి "ఈసంగతి మీారే నిన్న గ్రహించి, మీాకు పాఠం చెప్పను అని వెళ్ళిపోతిరి. మళ్ళీ ఇవ్వాళ రావటం ఏమంత బాగుంది! మేము బుద్ధిలేని వాళ్ళమన్న మాట తెలిసింది కాబట్టి, మీాకేమైనా బుద్ధిఉంటే ఈ క్లాసుకు ఇక రాకండి" అన్నాడు. ఆయన అప్పుడు దానికొప్పి, క్షమాపణ వేడి పాఠం చెప్పుకొన్నాడు. ఇంతకూ చెప్పేవిషయం ఏమిటంటే కోపమనేది ఉండకూడదు. అంటే అసలు ఉండకూడదనికాదు. అకారణంగా ఉండరాదు అని నేను అంటాను.

అధ్యాపకుడు మంచి దర్జా కలిగిఉండి, హుందా తనముతో తీరుతో న్యాయబుద్ధితో మెలగకపోతే పడే అవస్థ ఇంతా అంతా కాదు. పిల్లల దృష్టిలో, అతనిలో ఏ విపరీతం కనిపించకూడదు. లేక అతనిలో ఉండేదుర్గుణాలలో ఏదైనాకానీ, వికృతాలలో ఏదైనాకాని, ఆపసివాళ్ళకు కనపడ్డదా, ఇక ఆ మాష్టరుకు తాటాకులు కడతారు.

౬

## నేర్పూ—ఓర్పూ

కాలేజీలో కానీండి, హైస్కూలులో కానీండి అధ్యాపకు

డుగా ఉన్నవాడికి ఎక్కువగా ఓర్పు ఉండాలి. తరుణ వయస్కులైన విద్యార్థుల ఉత్సాహం ఉరకలు వేస్తూ ఉంటుంది. వారి జీవితంలో చైతన్యం ఎక్కువ. ఒకచోట అరగంటసేపు నిలకడగా కూర్చోలేరు. పట్టుమని పదినిమిషాలు ఏ విషయాన్నీ వినలేరు రాళ్ళపై నుండి జలజలమంటూ, కిలకిలమంటూ, పల్లానికి ప్రవహిస్తూ, గెంతుతూ ఎత్తైన కొండమీదినుంచి క్రిందికి గభీలున దూకుతూ, నవ్వుతూ పోయే సెలయేరులాగా ఉంటుంది వాళ్ళ జీవితం.

అల్లాంటి వాళ్ళను కదలకుండా మాట్లాడకుండా కూర్చోబెట్టి విద్యగరపటం సామాన్య విషయం కాదు. ఎంతో నేర్పు ఉండాలి.

నా క్లాసుల్లో పాఠం చెప్తూ ఉన్నా, కుర్రవాళ్ళు, పక్కవాడితో మాట్లాడనే మాట్లాడుతాడు. వాడ్ని వారించబోయి, మాష్టారు చిక్కుల్లో పడుతూ ఉంటారు ఒకసారి నా క్లాసులో ఇద్దరు కుర్రాళ్ళు ఓమూల కూర్చుని మాట్లాడుతున్నారు. అంటే ఒకడు ఏదో చెబుతూ ఉంటే ఇంకొకడు వింటూ ఉన్నాడు. ఇదంతా నేను పాఠం చెబుతూ ఉండంగానే!! నేను చూసి, ఆ ఇద్దరిలో ఒకడ్ని నుంచోమని, "నీవు పాఠం వినటంలేదు మాట్లాడుతున్నావు." అని కోప్పడ్డాను. ఆ అబ్బాయి నేను మాట్లాడటం లేదండీ అని వినయంగానే అన్నాడు. "అయితే ఏం చేస్తున్నావు. పాఠం వినకుండా?" అన్నాను. వాడేదో చెప్పు

తుంటే వింటున్నానన్నాడు. "ఇంకేం, ఏలాగయితేనేం పాఠం వినక పోవటానికి! మాట్లాడటం ఎంత తప్పో, మాట్లాడుతూ ఉంటే వినటం అంతే తప్పు" అని చెప్పాను. ఆకుర్రవాడి ధైర్యం చూడండి: "వినటం తప్పులేదండి. వినడగూ నెవ్వరు చెప్పిన అన్నాడతా" అంటూ ప్రారంభించాడు. క్లాసంతా నవ్వారు. ఇల్లాంటి చిక్కులు వస్తూ ఉంటవి.

అయితే ఇల్లాంటి చిక్కులు పెద్ద కష్టాలని నేను అనటం లేదు. అల్లాంటప్పుడు ఏదో నవ్వేసి తప్పించుకొని పాఠం చెప్పుకొని పోవచ్చు. కాని నిజమైన విద్యాబోధన అనేదే చాలా కష్టమైనపని. చెప్ప వలసిన విషయాలు తియ్యనిమాటలతో ఆకర్షకంగా చెప్పాలె. పాఠం వింటున్నప్పుడు విద్యార్థికి ఒక నాటక ప్రదర్శనం చూస్తున్నప్పుడు కలిగే ఆనందమే కలగాలె. ఇల్లాంటి ఆనందం కలగజేయాలంటే, అధ్యాపకుడు కథలు చెప్పాలె. మధ్య మధ్య నవ్వించాలె. అయితే విద్యార్థుల మనస్సులు ఇల్లాంటివాని మీదనే లగ్నంకాకుండా అసలు విషయం వాళ్లు గ్రహించే లాగున చెయ్యాలె. ఇదంతా అంత సులువైన పని గాదు.

ఇల్లాగ ఎంతో శ్రమపడి చెప్పవలసిన విషయాన్ని చక్కగా ఆలోచించి కథలతో కలిపి ఆకర్షకంగా చెబుతూ ఉన్నా, ఒకప్పుడు కుర్రాళ్లు అమాయికంగా అయితేనేం అల్లరికి అయితేనేం అనే మాటలు సహించి ఊరుకోవాలె. ఇల్లాంటి సహాన

శక్తి చాలా అవసరం. ఇల్లాంటి సహనశక్తియొక్క ఆవశ్యకతను గూర్చి ఒక్క ముక్క చెప్పి ఈ ప్రసంగం ఆపేస్తాను. నేను ఒకసారి పాఠం చెబుతున్నాను. నెపోలియన్‌ను గురించిన పాఠం అది. నెపోలియన్‌యొక్క తూర్పు దిగ్విజయాలను గురించీ, ఆ మహానియుని అప్రతిమాన శౌర్యసంపత్తిని గురించీ, ఆయున అఖండ విజయాలను గురించీ చెబుతూ ఉంటే నాతమువు పులక లెత్తింది. నా ధోరణి ఆవేశంతో, ఉద్రేకంతో, వెళ్లిపోతున్నది మహాప్రవాహం లాగ.

ఉద్రేకంతో మాట్లాడుతూ ఉన్నప్పుడు, ఎప్పుడైనా, ఒక్క మాట నత్తివస్తుంది నాకు.

ఆరోజున, ఒక్కమాట, ఒక్కటంటే ఒక్కటే, నత్తిగా పలికాను. పలికి నాలో నేను సిగ్గుపడ్డాను. అయితే అది ఎవరూ గమనించినట్టులేదు.

పాఠం చెపటం అయిపోయిన తరువాత పుస్తకం తెరచి ఆవి షయాన్ని చదవమన్నాను ఓ కుర్రవాణ్ణి. వాడు మామూలు గానే ప్రారంభించాడు. రెండు వాక్యాలు చక్కగాచదివాడు. మూడో వాక్యంలో నె నె నె నె న్నె పో పో పో పొలియన్—యు, యు, యు, యూరోప్‌లో, అ అ అ అన్ని దేశాలను జ జ జ జ జయించాడు, అనినత్తితోచదివాడు.

ఒక్క మాట పొరపాటున నత్తిగా అన్న కారణాన వీడు నన్ను ఇంతగా వెక్కిరిస్తున్నాడే అని వళ్ళు మండిపోయింది.

ఆపళంగా వాణ్ణి అమాంతం నమిలి మింగేద్దామన్నంత కోపం వచ్చింది. అనుభవం లేని మాస్టరు అయితే ఆరోజు ఆకుర్ర వాణ్ణి కొట్టనన్నా కొట్టేవాడు; లేకపోతే తాను గాజీనామా అయినా ఇచ్చేవాడు.

ఒక్క క్షణం అయినతరువాత నేను కోపం దిగమ్రింగుకొని మెల్లగా వాడితో ఏమిరా నన్నెక్కిరిస్తున్నావా ? అన్నాను. వాడుముఖంవేలేసి వినయంగా మి మి మి మ్ముల్ని వె వె వె వెక్కి ర్ ర్ ర్ ర్ చిందా కా న న న న్నా కేం ఖ ఖ ఖర్మం అండీ న న న న్నాకు న స స త్తి లే లే లే లేక పోతేగదా అన్నాడు. మొదట మరింత కోపం వచ్చింది. కాని దానితరు వాత విచారిస్తే, వాడికి నత్తిపైను నత్తి వుందనీ, నన్ను వెక్కిరించడం కాదనీ తెలిసింది. వాణ్ణి ఆరోజున కొట్టినట్లయితే ఎంత అభాసు అయ్యేదో !

మాస్టరు అయినవాడికి ఎంత ఓపిక, కావాలో చూడండి. అమాయకుడైన ప్రపంచం యెరగని కుర్రవాణ్ణి తీసుకొని, వాడికి విద్యగరపి, వివిధ శాస్త్రాలలో అనుభవ సహితమైన జ్ఞానం ఇచ్చి వాడి మనస్సును వికసింపచేసి, వాడి శరీరానికి దార్ఢ్యం వాడిఆత్మకు సంస్కారం కలుగజేయాలె. ఈభారం అంతా, ఉపాధ్యాయుడిది.

౨

క్రొత్తగా మాస్టరీపని దొరకటంతోనే ఆతనికి ముందుగా
తనభార్యకు చదువు చెప్పుకోవలెననీ, ఆవిడచేత ఇంగ్లీషు
మాట్లాడించాలనీ బుద్ధిపుడుతుంది. ఊళ్ళోవాళ్ళ భార్యలందరికీ
చెబుతూఉండగా నాస్వంత భార్యకే చెప్పుకోలేనా అనేధైర్యం
తో ఒకఇంగ్లీషు పుస్తకం కొనుక్కొస్తాడు. అక్షరాలు వచ్చిం
దాకా బాగానే సాగుతుంది చదువు అంతే. మాటల్లోనో
వాక్యాలు నేర్చుకొనే స్థితిలోనో ఆచదువుకు వెధవ ఆటంకాలు
ఏవో వచ్చి, చప్పున ఆగిపోవటం సంభవిస్తూ ఉంటుంది.
ఆవిడ ఆఇంగ్లీషు పుస్తకాన్ని నారు రాచ్చిప్ప మీద మూత
పెడుతుంది. దాంతో ఆతని గుండె బేజారైపోయి, ఇక ఆచ
దువు సట్టిపెడతాడు. చదువు చెప్పాలని రాత్రిళ్లు, ఆఅమ్మా
యిని కూర్చోపెట్టుకొని ప్రయత్నంతో చదువు సాగించినా
ఎన్నాళ్లో సాగదు. క్రొత్తగా కాపరానికి వచ్చినఆపిల్లకు చెప్ప
టానికి పగలు ఆయనకు తీరదు! నిద్రవేళ చదువు సాగదు!!
కళ్లుమూస్తూ, తెరుస్తూ చిటికెలేస్తూ ఉండంగానే మధ్య ఏదో
ముఖ్యమైన విషయం జ్ఞాపకానికి వస్తుంది ఆ పిల్లకు. "ఈచ
దువుకేం కానీ డి, రేపు కార్తీకమాసానికి యుద్ధం ఆపేసి
నవరసులు చాకచేస్తారుటగా అంటుంది. ఏమిటి ఆమాటకు
అర్థం? అంటే నవరసులు ప్రియులచేసి ఆడవాళ్ళను ఏడిపించే
టందుకే అసలు ఈయుద్ధం చేస్తూన్నట్టూ, కాసేపుఏడిపించి,

చాల్లేవీళ్ళను ఏడ్పించటం అని స్త్రీలపై జాలిదలచి యుద్ధం ఆపివే యటానికి ఎవరో నిశ్చయించినట్టూ ! ! ఇక చదువు సాగదు. ఆ తరువాత నవరసులు చౌకలయిందాకా చదువు ఆపేద్దామన్న నిశ్చయానికొస్తారు అనూతన వధూవరులు. అల్లారాక పట్టుపట్టి చదువు సాగించినా, దాని తరువాత ఒక నెలకైనా ఆ అమ్మాయికి కొంచెం వికారం ఏర్పడటం, అంతటితో చదువు పూర్తిగా ఆగిపోవటం తప్పదు.

మాష్టరు ఇంట్లో బిడ్డలకు చదువుచెప్పాలని కూర్చున్నా ఇల్లాగే [illegible] [illegible]. నేను ఒకసారి మా అమ్మాయికి లెక్కలు చెబుతున్నాను. ఒకడు ఒక పనిని మూడు రోజులలో చేస్తాడు. ఆ పనినే మరొకడు అయిదు రోజులలో చేస్తాడు. ఇద్దరూ కలిసి ఆ పనిని ఎన్ని రోజులలో చేస్తారూ? అని లెక్క. ఆ లెక్క మా అమ్మాయి చెయ్యలేక పోయింది. నేను కోప్పడి తెలిసేటట్టు చెబుతున్నాను. వంటింటి గుమ్మంలో నుంచుని మా ఆవిడ వింటూ ఉన్నది ఈ గొడవ అంతానూ. కోసిలేకూతురు చదువుకోటం చూచి ఆనందిస్తున్నదీ అనుకొన్నాను. మా అమ్మాయి లెక్క చెయ్యలేకపోయ్యేటప్పటికి దాన్ని చిన్న దెబ్బ కొట్టాను.

ఆవిడగారు గబగబా వచ్చి పిల్లను రెక్కపుచ్చుకొని తన వెనక్కు లాక్కుని "ఏమిటండీ వెధవ లెక్కలు. దానికి చెప్పటం ఎందుకూ! బిడ్డను కొడుతున్నారు కూడానూ? కాకపోయినా

ఏం లెక్కలివి ? ఒకడు ఒక పనిని మూడు రోజుల్లో చక్కగా పూర్తిచేయ గలిగి ఉంటే, అయిదు రోజులదాకా దేకే మరో వెధవను కూడా ఆ పనిలో ఇరికించటం ఏమంత తెలివైన పనండీ ?

ఆ ఒక్కడిచేతే చేయించుకోకూడదూ ? ఆ ఇద్దర్నీ కలపటం ఎందుకండీ ? వాళ్ళిద్దరూ కలిస్తే నక్సంధాలుపోతారు గాని చస్తే ఆ పని పూర్తి అవుతుందంటారా ? పిచ్చి ఏమన్నా మీకూ ? ఇల్లాంటి లెక్కలు చెయ్యలేకపోతేమానె, పిల్లదాన్ని కొట్టబోకండి, అంటూ దాన్ని లాక్కుని వెళ్ళింది.

ఒకరోజున ఒక కుర్రవాడికి ఒక లెక్క ఇచ్చి చెయ్యమన్నాను. లెక్క ఏమిటంటే - ఒకడు గంటకు పదిమైళ్ళచొప్పున పద్దెనిమిది గంటలు పరుగెత్తితే ఎంత దూరం పోగలడూ అని. ఆ కుర్ర వాడు ఆ లెక్క చేయటం ప్రారంభించి ఒక్కక్షణం అయిన తరువాత వెర్రిచూపులుచూస్తూ ఆగిపోయినాడు. ఏంరా అబ్బాయి అల్లాచూస్తావెందుకు-లెక్క చేశావా ? ఎన్నిమైళ్ళు అన్నాను. ఏమిటండీ అని అడిగాడు ఆ కుర్రాడు. "ఏమిటండీ ఏమిటూ, నీ ముఖం! గంటకుపదిమైళ్ళ చొప్పున పద్దెనిమిది గంటల్లో ఎన్నిమైళ్లు పోతాడో కనుక్కో" అని కోప్పడ్డాను. "కనుక్కుంటానండీ-చాలా దూరం పోతాడుగానీ, అసలు వాడు అల్లాగ పరుగెత్తితే, రెండు మూడుగంటలయ్యే సరికి గుండె పగిలి తపీమని చావడా" అని ఆలోచిస్తున్నానండీ అన్నాడు.

"చావడా, లెక్కల్లో మనుష్యులు చావరు. లెక్కప్రకారం పద్ధెనిమిది గంటలూ పరుగెత్తిగానిమరీ చావడు—ఇక లెక్క వెయ్యి" అని కోప్పడ్డాను.

ఇంకోచోట ఇల్లాగే లెక్కలు చెపుతూఉంటే, ఆ ఇంటి ఆవిడకు నా మీద కోపం వచ్చింది. ఆ లెక్కయిది ఒకతొట్టిఉంది. ఆ తొట్టికి ఒక రంధ్రం ఉంది. అందులో నుంచి గంటకు అయిదు గేలనుల నీరు కారిపోతుంది. గంటకు తొమ్మిది గేలనుల చొప్పున నీరును ఇచ్చే పంపు మూలంగా ఆ తొట్టి ఎంత కాలంలో నిండుతుంది ? అదీ లెక్క. ఆపిల్లకు అర్థం కాకపోతే తెలిసేటట్లు చెపుతూన్నదంతా వింటూన్నది గామాలు— చటుక్కున వచ్చేసి "మాష్టారూ లెక్కలైతే నాటుకు కాస్త తెలివైనవి చెప్పకూడదుటండీ. ఇదేం లెక్కలండీ" అన్నది. ఏమిటండి - ఏమిటి? అన్నాను నేను. "ఏమిటేమిటి నా ముఖం, నా మోరానూ! ఇందాకటినుండీ వింటూనే ఉన్నాను మీరు చెప్తూన్నది. చిల్లితొట్టిలో నీరు పోస్తుంటే, ఒక చెంబు కారిపోయేవి కారిపోతుంటే, ఎన్ని గంటల్లో నిండుతుందీ అని కాదూ మీరు అడుగుతా? బుద్ధి తెలివి తక్కువగా ఉంటేనండి. కోపమొస్తుందేమోగాని నేనంటే, ఆచిల్లితొట్టికి కాస్త మూటేసుకొని, ఆపళంగానీళ్ళోసుకుంటే వచ్చిన ఇబ్బంది ఏమిటి చెప్పండీ, ఈలెక్క అంతా అనవసరంగదా" అన్నది.

ఆవిడగారు లోపలికి వెళ్ళిపోయిన తర్వాత ఆవిడగారి పెద్ద అమ్మాయి కామాక్షి, అంటూన్నది—"అమ్మా ఏమిటే నువ్వు అల్లాగ అంటావు. అమ్మ పుస్తకంలో లెక్కలే ఆయన చెబుతున్నది. అవి పెద్ద పెద్ద దొరలు వ్రాసిన పుస్తకాలుకూడాను.

అయితేమటుకు అదేమిటే తల్లీ, దొరలైతేమటుకు తొట్టికి చిల్లిఉంటే, కాస్త మాటేసుగుని ఎందుకోరే? ఏమిటే తల్లీ—అయినా ఈ దొరలగోల నాకేం తెలుస్తుంది తల్లీ—నేనేం చదువుకున్న దాన్నా ఏమన్నానా, అంటూ వెళ్ళిపోయింది వాళ్ళమ్మ.

మరోసారి నేను మా చిన్నవాడికి లెఖ్ఖలు చెబుతున్నాను. ఒరే బాబూ మనం ఉన్న ఇల్లు పదహారువేల రూపాయల ఖరీదు గలదిరా. దీన్ని ఒక లక్ష రూపాయల కమ్మేస్తే ఎంత లాభం వస్తుందిరా అని నోటిలెక్క అడిగాను. వాడు తెల్ల పోయి చూడటం మొదలు పెట్టాడు. ఏం, చెప్పవేంరా? అన్నాను. వాడు బిక్క ముఖంతో "అసలు ఈ యిల్లు మనది కాదుగా నాన్నా" అన్నాడు. మనది కానప్పుడు ఆ ఇల్లు అమ్మటం ఎల్లాగ అని వాడికి పెద్ద సందేహం కలిగింది. వాడి సందేహాన్ని గ్రహించి అవునులే. ఈ ఇల్లు మనదే అనుకో. అనుకొని, అమ్మితే ఎంత లాభం వస్తుంది చెప్పూ అన్నాను. వాడు బోలెడు లాభం వస్తుందిలే నాన్నా అని విసుక్కున్నాడు. ఇల్లు మనది కానప్పుడు ఎందుకీ ఆలోచన అంతా, అని వాడి

ఊహా అయి ఉంటుంది.

ఉపాధ్యాయుడు ఇంటికగ్గర పిల్లలకు చదువు చెప్పబోతే ఇల్లాంటి తమాషాలు జరుగుతూ ఉంటవి. అంతేకాని ఇవో ఆటంకాలు కానే కావు: ఉపాధ్యాయుడు తప్పకుండా తన పిల్లలకు చదువు చెప్పుకుంటాడు. ఆ కుటుంబం జ్ఞానసంపత్తి గలదై, డబ్బులేకపోయినా ఆనందంతో తొణికిసలాడుతూ ఉంటుంది.

ఇంతకూ చెప్పొచ్చే దేమంటే ఉపాధ్యాయుడి వృత్తిలో సుఖమూ ఉంది, దానిని మించిన కష్టమూ ఉంది—అన్ని వృత్తుల మాదిరే ఇది. అయినా మామీద ఇతరుల కందరి అనవసరంగా అసహనం ఏర్పడిపోయింది ! !